





# మనం

## ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

మంగళవారం | 07 | మార్చి | 2023 | పేజీలు : 15


## కలర్ ఫుల్‌గా హోలీ జరుపుకోవాలి

- సహజ సిద్ధమైన రంగులు వాడాలి
- ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ఎంపీ నామ నాగేశ్వరరావు హోలీ పండుగ శుభాకాంక్షలు



**ఖమ్మం, మార్చి 6 (మనం బ్యూరో) :** సంబరాల రంగుల హెూళీ పండుగను అంబరాన్నంటేలా అత్యంత ఘనంగా సంప్రదాయ పద్ధతిలో ఆనందోత్సాహాలతో కలర్ ఫుల్ గా జరుపుకోవాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో ఆకాంక్షించారు. తెలంగాణా రాష్ట్ర ప్రజలకు ప్రత్యేకించి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు హోళీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే హిందువుల పండుగల్లో ఇదీ ఒకటి అని అన్నారు. వయసుతో సంబంధం లేకుండా చిన్నా పెద్దా, యువత అనే తారతమ్యం లేకుండా అందరూ అత్యంత ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకునే పండుగ హోళీ పండుగ అన్నారు. ఈ పండుగ అందరి జీవితాల్లోని చీకట్లను తొలగించి, బతుకులను రంగులమయం చేసి, కొత్తదనాన్ని తీసుకొచ్చి, ఎన్నో మధురానుభూతులు మిగుల్చుతుందని నామ ఆకాంక్షించారు. రంగులు, పూలు చల్లుకోవడం ద్వారా అందరి జీవితాల్లో ప్రేమ, సౌభాగ్యాలు వెల్లివిరిస్తాయని నామ పేర్కొన్నారు. సురక్షితమైన, సహజసిద్ధంగా తయారు చేసుకున్న రంగులు చల్లుకుంటూ ఆట పాటలతో ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకోవడం ఎంతో ఆరోగ్యదాయకమన్నారు. రసాయనాలతో తయారు చేసిన రంగులుకు దూరంగా ఉండడమే మంచిదన్నారు. రాత్రి వేళ హోలికను దహనం చేసేటప్పుడు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని నామ తెలిపారు.

## గ్రీవెన్స్ డే దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

వివరాలు 2లో..





## డబుల్ ఇండ్లకు ఎవరైనా డబ్బులు అడిగితే క్రిమినల్ కేసులు

-భద్రాద్రి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

వివరాలు 6లో..

### నిధులు విడుదల పట్ల

# కేసీఆర్‌కు కృతజ్ఞతలు

ఇచ్చిన హామీ నెరవేర్చుకున్న సీఎం: సండ్ర



**సత్తుపల్లి, మార్చి 6(మనం న్యూస్) :** నియోజకవర్గ అభివృద్ధికి 50 కోట్ల రూపాయల ఎస్టీఎఫ్ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య కృతజ్ఞతలు తెలిపారు. సత్తుపల్లి మున్సిపాలిటీ 30 కోట్లు, తల్లాడ మేజర్ పంచాయతీకి 10 కోట్లు, కల్లూరు మేజర్ పంచాయతీ 10 కోట్లు కేసీఆర్ మంజూరు చేశారని తెలిపారు. సింగరేణి నుండి 100 కోట్లతో సత్తుపల్లి పట్టణ అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం కృషి చేసిందని ఆయన అన్నారు. సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామంలో జయ మంగళం ట్రస్ట్ హాస్పిటల్ కి వచ్చిన సందర్భంగా మంత్రి హరీష్ రావు హామీ ఇచ్చిన రోడ్ల నిర్మాణ పనులకు జీవో జారీ చేశారని అన్నారు. వ్యక్తిగతంగా ఎవరు అభివృద్ధి చేయలేరు ప్రజా ప్రతినిధులుగా ప్రభుత్వ సహకారంతో ప్రతి ఒక్కరు ప్రజా సేవలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధునికి సహకారం అందిస్తుందని అన్నారు. స్థానిక సంస్థలను బలోపేతం చేయడానికి జనవరి 18న బహిరంగ సభలో ప్రతీ గ్రామపంచాయతీ 10 లక్షల రూపాయలు ప్రకటించి సర్పంచులకు తోడ్పాటునిస్తూ హామీ ఇచ్చి నెల రోజుల్లో నిధుల విడుదల జీవోను ఇచ్చిన గొప్ప ముఖ్యమంత్రి కేసీఆర్ అని 2లో...

# రెవిన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం, మార్చి 6 (మనం బ్యూరో) :** రెవిన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి తహశీల్దార్లతో రెవిన్యూ సమస్యల పరిష్కారం పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. పెండింగ్ జిఎల్ ఎం, సక్సేషన్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ భూములు, ప్రభుత్వ సేకరణ భూముల వివరాలు సమర్పించాలన్నారు. బలహీన వర్గాలకు ఇండ్ల స్థలాల పంపిణీకి స్థలాలు గుర్తించాలన్నారు. జీవో 58, 59 లపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. బూత్ స్థాయి అధికారులకు పారితోషకం విడుదల అయినట్లు, అట్టి కాలమునకు పనిచేసిన బూత్ లెవల్ అధికారుల జాబితా సమర్పించాలన్నారు. ఫోటో సిమిలర్ వేరిఫికేషన్ ప్రక్రియపై సమీక్ష చేయాలని, క్షేత్ర స్థాయి తనిఖీలు వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, సాంఘీక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కె. సత్యనారాయణ, పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలి

## – జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం, మార్చి 6 (మనం బ్యూరో) :** గ్రీవెన్స్ డే లో ప్రజలు సమస్యల పరిష్కారానికి సమర్పించిన దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, ఐడిఒసి సమావేశ మందిరంలో గ్రీవెన్స్ డే నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను పరిష్కారానికి ఆదేశాలు ఇస్తూ, సంబంధిత శాఖ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామానికి చెందిన అజిత, న్యూలక్ష్మీపురం గ్రామం నుండి ఎస్కె. ఖాదర్ లు తమకు సదరం క్యాంపులో పాల్గొనే అవకాశం కల్పించగలందులకు కోరగా, డిసిహెచ్ఎస్ కు తగు చర్యకై కలెక్టర్ ఆదేశించారు. వైరా మండలం, లింగన్నపాలెం గ్రామానికు చెందిన విశ్వబ్రాహ్మణులు, తాము బిసి కార్పొరేషన్ నుండి 2017–18 లో ఋణ మంజూరు కొరకు దరఖాస్తు చేసినట్లు, జాబితాలో పేర్లు వచ్చిన, ఋణం ఇప్పటికి మంజూరు కాలేదని, మంజూరు చేయించగలందులకు దరఖాస్తు చేయగా, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. రామాలయంగుడి, పాండురంగాపురం, ఖమ్మం నుండి బోయిన విజయలక్ష్మి తనకు డబల్ బెడ్ రూం ఇల్లు మంజూరుకు కోరగా, తహసీల్దార్ కు తగుచర్యకై ఆదేశించారు. బాణాపురం గ్రామం, ముదిగొండ మండలం నుండి శనగల రఘు, తన కుమార్తెకు వికలాంగుల పింఛను మంజూరు కు కోరగా, డిఆర్డీఓ ను తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం, కొదుమూరు గ్రామం నుండి ఎస్. రమాదేవి, తన భర్త కరోనా తో మృతి చెందారని, కరోనా ఆర్థిక సహాయం మంజూరుకు కోరగా, జిల్లా వైద్యాధికారిని తగుచర్యకై ఆదేశించారు. ఏన్కూరు మండలం, తిమ్మారావుపేట గ్రామం నుండి వేముల భూక్యా మున్య, తనకు బురదరాఘవపురం గ్రామ పంచాయతీ సర్వే నెం. 469 లో తన తండ్రి పేర 5 ఎకరాలు, తన తల్లి పేర 4.09 ఎకరాలు, మొత్తం 9.09 ఎకరాలు పట్టాభూమి ఉన్నట్లు, సర్వే నెంబర్ 469 కి బదులుగా 468 గా రెవిన్యూ శాఖ వారు నమోదుచేసినట్లు, తప్పును సరిచేసి, వారిపై చర్యలు తీసుకోవాలని కోరగా, తహసీల్దార్ కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. కూసుమంచి మండలం భగత్ వీడు తాండ నుండి బి. రమేష్, తాను బికాం చదివినట్లు,ఉపాధికి మీ సేవ కేంద్రం మంజూరు కు కోరగా, కలెక్టరేట్ పరిపాలన అధికారిని తగుచర్యకై ఆదేశించారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామం నుండి పాలడుగు శ్రీనివాసరావు, తనకు సర్వే నెం. 168 లో ఉన్న 0.32 గుంటల భూమికి ఈ-పాస్ బుక్ కొరకు కోరగా, తహసీల్దార్ కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం నాగిలిగొండ గ్రామం నుండి అరికోట్ల రామారావు, తనకు దళితబంధు మంజూరుకు కోరగా, ఎస్సి కార్పొరేషన్ ఇడి కి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశమై, మండల ప్రత్యేక అధికారులుగా ఉన్న జిల్లా అధికారులు మండలాల సందర్శనకు వెళ్ళినప్పుడు కంటి వెలుగు శిబిరాల తనిఖీలు చేయాలని, రోజువారి తక్కువ మొబలైజేషన్ ఉన్న కేంద్రాల్లో ప్రత్యేక దృష్టి పెట్టి, శాఖల మధ్య సమన్వయం చేసి, లక్ష్యం మేరకు కంటి పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయా మండలాల్లోని మన ఊరు-మన బడి పనుల పురోగతిని పర్యవేక్షణ చేయాలని ఆయన తెలిపారు. ప్రతి తరగతి గది, వెనుక గోడపై మంచి పెయింటింగ్ లు వేయించాలని ఆయన అన్నారు. దళితబంధు పథకంలో డెయిరీ యూనిట్ల సేకరణలో మిగులు యూనిట్లు ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారిణి శిరీష, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కందుకూరుకు రాజ్యసభ సభ్యులు రాక

**సత్తుపల్లి, మార్చి 6(మనం న్యూస్) :** : మంగళవారం కందుకూరు శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఎద్దుల బల ప్రదర్శన, కబడ్డీ పోటీలు క్రీడాస్థలాలకు సత్తుపల్లి నుండి కార్లు ర్యాలీలో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి , వద్దిరాజు రవిచంద్ర వీరు ఇరువురు ర్యాలీలో పాల్గొంటారని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. సత్తుపల్లి క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులకు భారీ స్వాగతం పలకాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, సత్తుపల్లి ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్రావు, సొసైటీ చైర్మన్ చల్లగుల్ల కృష్ణయ్య, పలువురు వార్డు కౌన్సిలర్లు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అదృశ్యం..

**కరకగూడెం మార్చి 6 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని పద్మాపురం గ్రామంలో మహిళా అదృశ్యం కేసు నమోదయింది. తల్లి తోలెం నరసమ్మ స్థానిక పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన ఎస్ఐ జీవన్ రాజు దర్యాప్తు చేపట్టారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.కార్లపల్లి గ్రామం, గోవిందరావుపేట మండలం, ములుగు జిల్లాకు చెందిన ఈక శ్రావణి (వయసు 25) భర్త సురేందర్, తల్లి తోలెం నరసమ్మతో కలిసి ఐదో తారీకు నాడు పద్మాపురం గ్రామానికి చెందిన ఈసం నరసింహా రావు ఇంటికి వచ్చారు. 6 తేదీ ఉదయం తెల్లవారుజామున 4 గంటలకు ఇంట్లో నుండి వెళ్లిపోవడంతో వెతికి స్థానిక పోలీస్ స్టేషన్ కు తల్లి తోలేం నరసమ్మ వచ్చి పిటిషన్ అందించారని ఆయన తెలిపారు. సమాచారం తెలిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ కు, ఈ నెంబర్లకు, 8897067328,8712682102 తెలపగలరని ఆయన కోరారు.




# మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన సీఐ దోమల రమేష్

**దుమ్ముగూడెం, మార్చి 6 (మనం న్యూస్) :** దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామంలోని హాస్పిటల్ వెనుక క్రీడ మైదానంలో కొర్సా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న దుమ్ముగూడెం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సీఐ దోమల రమేష్ గారి చేతులమీదుగా ప్రారంభమైనది. సీఐ దోమల రమేష్ క్రీడాకారులకు క్రీడా స్ఫూర్తితో ఉండాలని ఎటువంటి గొడవలకు తావు ఇవ్వద్దని మండలంలో ఉన్న క్రీడాకారులు ఈ టోర్నమెంట్ ని నడిపించాలని సూచించారు. మొదటిరోజు నిర్వహించిన లీగ్ మ్యాచ్లలో దుమ్ముగూడెం పోలీస్ టీం దుమ్ముగూడెం టీచర్స్ టీం తలపడగా దుమ్ముగూడెం టీచర్స్ టీం విజేతగా నిలిచి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా టీచర్ రవికుమార్ నిలిచారు .ఈ కార్యక్రమానికి ఎంపీపీ రేసు లక్ష్మి, జడ్పిటిసి తెల్లం సీతమ్మ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అన్నే సత్యనారాయణమూర్తి. కార్యదర్శికనితిరాముడు. మండల సర్పంచులు తెల్లం వరలక్ష్మి. జ్యోతి, కల్లూరి దేవి, ఆదివాసీ నాయకులు సోయం కామరాజు, మల్లు దొర తదితరులు పాల్గొన్నారు.

# మధుకాన్ షుగర్స్ ఎదుట చెరుకు కూలీల ఆందోళన

### కాలువలో కూలీ గల్లంతైన పట్టించుకోరా అంటూ ఆగ్రహం

### తమకు న్యాయం చేయాలంటూ డిమాండ్

**నేలకొండపల్లి, మార్చి 6(మనం న్యూస్) :** మండలంలోని మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ ఎదుట చెరుకు నరికే కూలీలు ఆందోళనకు దిగిన ఘటన సోమవారం రాత్రి జరిగింది. వివరాల ప్రకారం గత ఆదివారం రాజేశ్వరపురం గ్రామ వద్ద గల సాగర్ కాలువలో ప్రకాశం జిల్లాకు చెందిన చెరకు కూలి రూప గల్లంతైన విషయం తెలిసిందే. కూలి గల్లంతై రెండవ రోజు గడుస్తున్న స్థానిక మధుకాన్ షుగర్స్ యాజమాన్యం పట్టించుకోకపోవడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం చెరుకు నరికేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లాకు చెందిన వలస కూలీలను తీసుకొచ్చారు. తమను చెరుకు నరికేందుకు సుదూర ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం తమ బాగోగులు పట్టించుకోకపోవడంతో పాటు ఒక నిండు ప్రాణం కాలువలో పడి గల్లంతైన స్పందించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువలో కూలి గల్లంతయి రెండవ రోజు గడుస్తున్న ఆచూకీ దొరకకపోవడంపై కుటుంబ సభ్యులు తోటి కూలీలు బోరున విలపించారు. ఒక నిండు ప్రాణం బలవుతున్న సంబంధిత యాజమాన్యం పట్టించుకోరా అంటూ మండిపడ్డారు. ఇప్పటికైనా యాజమాన్యం తక్షణమే స్పందించి సాగర్ కెనాల్



నీటి సరఫరాను నిలిపివేసి కాలువలో గల్లంతైన తమ కుటుంబ సభ్యురాలు, కూలి రూప ఆచూకీ కోసం ప్రయత్నించాలని, తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు, తోటి కూలీలు డిమాండ్ చేశారు. మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ వద్ద ఆందోళనకు దిగిన చెరకు కూలీలకు స్థానిక కాంగ్రెస్ పార్టీ, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తమ సంపూర్ణ మద్దతు, సంఘీభావం తెలియజేశారు. చెరకు కూలీలకు జరిగిన నష్టంపై తక్షణమే యాజమాన్యం స్పందించి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, ఎమ్మార్పీఎస్ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో హోలీ సంబురాలు




**ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 6(మనం న్యూస్) :** నగరంలో ని స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో సోమవారం విద్యార్థులు హోలీ సంబరాలు నిర్వహించారు. సహజమైన రంగులతో పాఠశాల చిన్నారులు హోలీ వేడుకలలో పాల్గొన్నారు. విద్యార్థులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ వసంతోత్సవం జరిపారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ పురాణాల కాలం నుంచి హోలీ వేడుకలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రకృతి రమణీయతలోని వివిధ రంగురంగుల పుష్పాల విశిష్టత , వాతావరణ మార్పులకు చిహ్నంగా హోలీ పర్వదినాన్ని జరుపుకుంటున్నామన్నారు. బంధుమిత్రుల మధ్య అనురాగ ఆప్యాయతలు పెంపొందడానికి హోలీ వేడుకలు దోహదపడుతున్నాయని వివరించారు. వసంతకాల ఆగమనాన్ని తెలియజేసే హోలీ పర్వదిన ప్రత్యేకతను తెలియజేయడానికి తమ పాఠశాలలో హోలీ సంబరాలను నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిధులు విడుదల పట్ల..

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. నియోజకవర్గంలో 65 కమ్యూనిటీ హాల్ లను మంజూరు చేయించుకుని శంకుస్థాపన చేసుకున్నామన్నారు. శుభకార్యాలకు అన్ని మౌలిక అవసరాలకు ఉపయోగపడేలా వేదికతో కూడిన కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సర్పంచులను బిఎంఎఫ్టి నిధులతో ఎంపీటీసీలను, వార్డు కౌన్సిలర్ల ప్రతిపాదనలతో పనులనూ చేసి కౌన్సిలర్లను గౌరవించుకున్నామన్నారు. వ్యక్తిగత అవసరాల కోసం చాలామంది చాలా రకాలుగా విమర్శిస్తున్నారు, పార్టీ విధానానికి సిద్ధాంతానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు ఉండాలి. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి సమయాను గుణంగా అవకాశం వస్తుంది. నాకు కూడా ఎమ్మెల్యేగా సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల దీవెనలతో మూడుసార్లుగా అవకాశం వచ్చింది. బిఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమం చూసే పార్టీ. దేశంలోని రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుంది, మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అవడం ఖాయం. దీన్నెవరూ ఆపడం ఎవరి తరం కాదు ఆయన జోస్యం చెప్పారు. అధికారపక్షం ప్రతిపక్షం వచ్చే ఎన్నికల్లో పాలు నీరుగా వేరువేరుగానే ఉంటాయి. గెలుపు మాత్రం బిఆర్ఎస్ పార్టీ పక్షానే ఉంటుందన్నారు. ఈనెల 20 లోపు మంత్రి హరీష్ రావు చే కల్లూరు పెనుబల్లిలో ప్రభుత్వ హాస్పటల్ నిర్మాణాలకు శంకుస్థాపనలు చేయించనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులుగా సర్దుబాటితో ధోరణిని వ్యవహరిస్తూ ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ పోవాలి అన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసం పూడి డి మహేష్, గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, సత్తుపల్లి ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్రావు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లగుల్ల కృష్ణయ్య, వార్డు కౌన్సిలర్లు, పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 'డబుల్' ఇళ్ల కేటాయింపుకు ఎవరైనా డబ్బులు అడిగితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

**– భద్రాద్రి జిల్లా కలెక్టర్ అనుదీప్**
**– నిరుపేదలకు రెండు పడక గదులు ఉచితంగా ఇస్తున్నాం**
**– కొత్తగూడెం పాల్వంచ మండలాల్లో అనర్హులకు ఇళ్లు మంజూరు చేశారని ఫిర్యాదు**



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 6 (మనం ప్రతినిధి) :**
ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఇల్లు లేని నిరుపేదలకు రెండు పడక గదులు ఉచితంగా ఇస్తున్నామని , ఎవ్వరికీ ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు . సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిచి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు . ఈ సందర్భంగా కొత్తగూడెం , పాల్వంచ మండలాల్లో అనర్హులకు ఇళ్లు మంజూరు చేశారని వచ్చిన ఫిర్యాదులపై కలెక్టర్ స్పందిస్తూ ఎక్కువ ఆదాయం , ఇళ్లున్న వారుంటే వివరాలు అందచేయాలని విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు . రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపుకు ఎవరైనా డబ్బులు అడిగితే అటువంటివారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని చెప్పారు . రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపునకు వచ్చిన దరఖాస్తులు ప్రకారం లబ్దిదారుల సమక్షంలో వీడియోగ్రఫీ నడుమ లాటరీ నిర్వహించడం జరిగిందని చెప్పారు . అనర్హులకు కేటాయించినట్లు వచ్చిన ఆరోపణలపై క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు .

**ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు కొన్ని :-**

పినపాక మండలం , ఏడూళ్ల బయ్యారం గ్రామానికి చెందిన దడిగల బుచ్చయ్య తన తల్లి దడిగల కనకమ్మ మరణ ధృవీకరణ పత్రం కొరకు దరఖాస్తు చేసుకున్నానని , జాప్యం చేస్తున్నారని చేసిన ఫిర్యాదును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని భద్రాచలం ఆర్డీఓకు ఎండార్స్ చేశారు .

కొత్తగూడెం మున్సిపాల్టీలోని 20 వ వార్డుకు చెందిన ప్రజలు వార్డులో సిసి రోడ్డు సగం వరకు వేసి ఆపేశారని , దానివల్ల మురుగునీరు ఇళ్లలోకి వస్తున్నాయని , మురుగునీటి నిలిచిపోవడంతో మురుగువాసన వస్తున్నదని , సిసి రోడ్లు , సిసి డ్రెయిన్ నిర్మించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ , పట్టణ ప్రణాళిక అధికారులు తగు చర్యలు చేపట్టాలని ఎండార్స్ చేశారు .

అన్నపురెడ్డిపల్లి మండలానికి చెందిన 36 మంది గిరిజన రైతులు 2003 సంవత్సరం నుండి పోడు భూములు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని , అటవీశాఖ అధికారులు మాపై కేసులు పెట్టి జైలుకు పంపారని , ఆ పోడు భూములు తప్ప తమకు వేరే భూములు లేవని , పోడు పట్టాలు ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు కొరకు ఆర్ఎఎస్ఆర్ డిటికి ఎండార్స్ చేశారు .

ముల్కలపల్లి మండలం , ఒడ్డురామవరం గ్రామానికి చెందిన బానోత్ బుల్లెమ్మ 10 సంవత్సరాల క్రితం తన భర్త మరణించాడని , తనకు ఎలాంటి ఆస్థి లేదని , తనకు ఉపాధి అవకాశం కల్పించాలిని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు కొరకు ఉపాధి కల్పనాధికారికి ఎండార్స్ చేశారు .

అశ్వారావుపేట గ్రామానికి చెందిన గుర్రాల శ్రీనివాసరావు అశ్వారావుపేట గ్రామ రెవిన్యూ సర్వే నెం . 1228 లో గుర్రాల ముత్తయ్య పేరున 15 ఎకరాలు పట్టాచేసియున్నారని , తాతగారి నుండి వారసత్వంగా వచ్చిన భూమిని ముగ్గురు అన్నాతమ్ముళ్లు సమానంగా పంచుకున్నామని , అట్టి భూమికి ఈ పాసు పుస్తకాలు మంజూరు చేపించాలని చేసిన ధరఖాస్తును పరిశీలించిన ఆయన తగు చర్యలు నిమిత్తం అశ్వారావుపేట తహసిల్దారుకు ఎండార్స్ చేశారు .

కొత్తగూడెం మున్సిపాల్టీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛ కార్మికులుగా పనిచేస్తున్నామని , సెప్టెంబర్ నుండి రావాల్సిన వేతనాలను మంజూరు చేయడంతో పాటు ప్రస్తుతం చెల్లిస్తున్న 3 వేల వేతనాన్ని పెంచాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం డిఈఓకు ఎండార్స్ చేశారు . ఈ సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# మహిళల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ఆరోగ్య మహిళా కేంద్రాలు ఎంతో ఉపయోగం

**– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**– మహిళా ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు**
**– జిల్లాలోని ఎర్రగుంట , పర్ణశాల , పెనగడప , యంపి బంజర మరియు కొమరారం ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో మహిళా ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు**
**– ప్రతి మంగళవారం మహిళలకు ఆరోగ్య పరీక్షలు**



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 6 (మనం ప్రతినిధి) :**
మహిళల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ఆరోగ్య మహిళా కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు . మహిళా ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు , సిపిఆర్ నిర్వహణపై సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో టాస్కోర్సు కమిటి సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు 8 వ తేదీన మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు 8 రకాల అనారోగ్య సమస్యలకు ఉచిత వైద్యం అందించేందుకు జిల్లాలోని ఎర్రగుంట , పర్ణశాల , పెనగడప , యంపి బంజర మరియు కొమరారం ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మహిళా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు . ఆరోగ్య కేంద్రాల్లో ప్రతి మంగళవారం మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు . మధుమేహం , రక్తపోటు , రక్తహీనత , ఇతర సాధారాణ పరీక్షలు , ఓరల్ , సర్వైకల్ , రొమ్ము క్యాన్సర్ల స్క్రీనింగ్ , థైరాయిడ్ , సూక్ష్మ పోషక లోపాలు , ఆయోడిన్ , ఫోలిక్ యాసిడ్ , ఐరన్లోపం , విటమిన్ బి 12 , విటమిన్ డి పరీక్షలు , చికిత్స , ఉచిత మందులు , మూత్రకోశ ఇన్ఫెక్షన్లు , పెల్విక్ ఇన్ఫ్లమేటరీ వ్యాధుల పరీక్షలు , మెనోపాజ్కు సంబంధించిన పరీక్షలు , అవసరమైన వారికి హార్మోన్ రీ ప్లేస్మెంట్ థెరపీ , కౌన్సిలింగ్ , నెలసరి సమయంలో వచ్చే సమస్యలు , సంతాన సమస్యలపై పరీక్షలు , అవసరమైన వారికి స్కానింగ్ , సెక్స్ సంబంధిత అంటువ్యాధుల పరీక్షలు , అవగాహన బరువు నియంత్రణ , యోగా వ్యాయామంపై వైద్యసేవలు అందచేయనున్నట్లు ఆయన తెలిపారు . వైద్య సేవలు కొరకు వచ్చే మహిళలకు సహాయతకు మహిళా ఆరోగ్య కేంద్రల్లో కియోస్కులు ఏర్పాటు చేయాలని ఆసుపత్రుల సమన్వయ అధికారికి సూచించారు . జిల్లా ప్రధాన ఆసుపత్రిల్లో ఆరోగ్య మహిళ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని చెప్పారు . మహిళా ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలు అందించేందుకు వైద్యాధికారులకు , ఏఎన్ఎంలకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు . వైద్య పరీక్షలు నిర్వహణకు అవసరమయ్యే పరికరాలు , అవసరమైన మందులు జిల్లాకు వచ్చినట్లు ఆయన చెప్పారు . వైద్య సేవలు నిర్వహణ తదుపరి ప్రత్యేక వైద్య సేవలు అవసరమైన వానిని హైదరాబాదుకు సిఫారసు చేయనున్నట్లు చెప్పారు . ఆరోగ్య మహిళా కేంద్రాల్లో చేయనున్న 8 రకాల ప్రత్యేక వైద్యసేవలపై అన్ని శాఖల అధికారులతో , సిబ్బందికి అలాగే వారి కుటుంబ సభ్యులకు తెలియచేయాలని చెప్పారు . మున్సిపాల్టీలు , పంచాయతీలు , మహిళా స్వయం సహాయక సంఘాల్లో మహిళా ఆరోగ్య కేంద్రాల ద్వారా అందించే వైద్య సేవలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు . మహిళా ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలు నిర్వహణపై జిల్లా మొత్తం నలుమూలలకు సమాచారం చేరాలని ఆయన పేర్కొన్నారు . ప్రతి మహిళా పరిపూర్ణ ఆరోగ్యవంతురాలిగా ఉండాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న ఈ ఆరోగ్య కేంద్రాలను మహిళలు సద్వినియోగం చేసుకుని పరిపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని ఆయన తెలిపారు . ఆరోగ్య కేంద్రాల్లో మహిళకు వైద్య సేవలు అందించేందుకు సన్నద్ధంగా ఉన్నట్లు ఆయన వివరించారు . ఆరోగ్య సమాచారాన్ని తక్షణమే పోర్టల్లో అప్లోడ్ చేయుటకు డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చినట్లు ఆయన స్పష్టంచేశారు . అకస్మాత్తుగా గుండెనొప్పి గురైన వారికి సిపిఆర్ నిర్వహణ ద్వారా ప్రాణాలు కాపాడేందుకు 13 వ తేదీన ప్రారంభించనున్నట్లు చెప్పారు . పంచాయతీ , మున్సిపల్ , మహిళా స్వయం సహాయక సంఘాలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు . ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష , డిపిఓ రమాకాంత్ , ఆసుపత్రుల సమన్వయ అధికారి రమాకాంత్ , ఆర్డీఓలు స్వర్ణలత , రత్నకళ్యాణి , అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# టిబి పేషెంట్లకు అండగా బండి పార్థసారథి

**సత్తుపల్లి టౌన్, మార్చి 6 (మనం న్యూస్):** రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి టిబి పేషంట్లలో మనోధైర్యం నింపడానికి వారికి ఫుడ్ బాస్కెట్ అందిస్తున్నారు . ఈ ఫుడ్ బాస్కెట్ లో మంచి నూనె, కందిపప్పు, బెల్లం, రైస్ ,ఇడ్లీ రవ్వ, పల్లీలు ,గోధుమపిండి, మిల్క్ పౌడర్ , గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా అవినాష్ చేతుల మీదుగా వారికి మందులతో పాటు న్యూట్రిషన్ కిట్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. అవినాష్ మాట్లాడుతూ టీబీ వ్యాధిగ్రస్తులకు రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి అందిస్తున్న న్యూట్రిషన్ , ఫుడ్ బాస్కెట్ పేషెంట్లకు ఎంతగానో ఉపయోగపడుతుందని దీని పేషెంట్లు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు అలాగే టిబి పేషెంట్లు కాంటాక్ట్ పర్సన్స్ ని కూడా స్క్రీనింగ్ చేసి వారికి ఎలాంటి లక్షణాలు లేకపోతే వారిలో టిబి ఇన్ఫెక్షన్ గుర్తించడానికి ఐ జి ఆర్ ఎ ,టీబీ గోల్ టెస్ట్ కొరకు గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రక్త నమోనాలను తీసుకోవడం జరుగుతుందని వాటిని టీ హబ్ వెహికల్ ద్వారా ఖమ్మం పంపిస్తున్నామని ఎవరికైనా ఇన్ఫెక్షన్ ఉన్నట్లయితే వారికి ఆరు నెలల పాటు టిబి ప్రివెంట్యు తెరిపి కింద మందులు అందిస్తున్నామని అన్నారు, ఈ మందులు పరీక్షలు పూర్తి ఉచితంగా అందిస్తున్నామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో టిబి నోడల్ పర్సన్ పి .నరసింహారావు , ఎస్ టి ఎస్ సురేష్ డి . శ్రీనివాస్ సిహెచ్ సి ఆర్ఎంఓ భాస్కర్ పాల్గొన్నారు.

# సిల్ట్ (పూడిక ) తీత పనుల వలన మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం

**– ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నళిని**

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 6 (మనం ప్రతినిధి) :** అశ్వాపురం మండలం కుమ్మరిగుడెం, దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద గల మిషన్ భగీరథ పంప్ హౌజ్ లో గోదావరి వరదల ప్రవాహం వల్ల గత నాలుగేండ్లుగా ఇసుక/సిల్ట్ కొద్ది కొద్దిగా పంప్ హౌజ్ లో పేరుకుపోవడం వలన పంపింగ్ కు తరచుగా అంతరాయం కలుగుతుందని, ఈ నేపథ్యంలో పూడిక(సిల్ట్) తీయడం మార్చి 13వ తేదీ నుంచి 29 వ, తేదీ వరకు జరుగుతుందని మిషన్ భగీరథ గ్రిడ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నళిని తెలిపారు.

కావున అన్ని గ్రామాలకు రోజు విడిచి రోజు మిషన్ భగీరథ నీటి సరఫరా చేయడం జరుగుతుందని చెప్పారు. గ్రామ పంచాయతీలలో నీటి సమస్య ఏర్పడకుండా ప్రజలు ముందస్తుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఆమె చెప్పారు.

ఇంటెక్ వెల్ నుంచి ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు మిషన్ భగీరథ వాటర్ సప్లై కొనసాగే వివరాలు.

కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో....

రూరల్ హాబిటేషన్స్ లో రెగ్యులర్ గా నీటి సరఫరా,

– కొత్తగూడెం యు ఎల్ బి (మున్సిపాలిటీ) లో నీటి సరఫరా ఉండదు. పాల్వంచ ( మున్సిపాలిటీ)లో నీటి సరఫరా ఉండదు.

– ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గం:

ఇల్లందు యు ఎల్ బి ( మున్సిపాలిటీ)లో నిరంతరం నీటి సరఫరా, రూరల్ హేబిటేషన్లలో రోజు విడిచి రోజు – అశ్వరావుపేట నియోజకవర్గం రూరల్ హేబిటేషన్లలో రోజు విడిచి రోజు నీటి సరఫరా – పినపాక అసెంబ్లీలో రోజు విడిచి రోజు మిషన్ భగీరథ నీటి సరఫరా కొనసాగుతుంది. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించి సహకరించాలని కోరారు. అలాగే ప్రకటించిన తేదీలలోమార్పులు, చేర్పులు జరిగే అవకాశం ఉంటుందని నళిని పేర్కొన్నారు.

## మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ, తహశీల్దార్





**కరకగూడెం, మార్చి 6**

**(మనం న్యూస్):** కరకగూడెం మండల ప్రజలకు కరకగూడెం ఎంపీపీ రేగా కాళిక, తాసిల్దార్ ఉషా శారద హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని శుభాకా ంక్షలు తెలిపారు. హోలీ రోజున మండల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆనందంగా పండగ జరుపు కోవాలని, సహజ రంగులతో రంగులు పూసుకుని ఆనందంగా ఉండాలని వారు కోరారు.

# కృష్ణయ్యకు జడ్పీటీసీ దిరిశాల ప్రమీల నివాళులు..



**తల్లాడ, మార్చి 6 (మనం న్యూస్):**
తల్లాడ మండలంలోని ముద్దునూరు గ్రామపంచాయతీ పరిధిలోని రంగాపురం గ్రామానికి చెందిన కిలారి వెంకటేశ్వరరావు తండ్రి కృష్ణయ్య ఇటీవల మరణించారు. సోమవారం ఆయన దశ దిన కర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ జడ్పీటీసీ దిరిశాల ప్రమీల హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కృష్ణయ్య మృతి బాధాకరమన్నారు. నివాళులర్పించిన వారిలో కలకోడిమ ఎంపీటీసీ ఆదూరి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు, నాయకులు కట్టా రాము, భూపతి రావు, ముద్దనూరు రైతు సమన్వయ నాయకులు కిలారి ప్రసాదు, కట్టా రవి తదితరులు ఉన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా స్త్రీ పురుష సమానత్వంకై పోరాడాలి

- స్త్రీలపై అణిచివేత,లైంగిక దాడులకు వ్యతిరేకంగా పోరాడాలి
- స్త్రీలను వంటింటి కుందేలుగా మార్చేందుకు హిందుత్వ శక్తుల కుట్ర
- ఆదివాసీ మహిళలపై దాడులు అమానుషం
- పోడు రైతులందరికి పట్టాలు ఇవ్వాలి
- పిఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ సంధ్య పిలుపు




**ఇల్లందు, మార్చి 6 (మనం న్యూస్) :** ఇల్లందు ప్రగతిశీల మహిళా దినోత్సవ సందర్భంగా పిఓడబ్ల్యూ ఇల్లందు పాత బస్టాండ్ ప్రాంగణంలోని ముషఫిర్ ఖానాలో పి ఓ డబ్ల్యు జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి మోకాళ్ల సుగుణ అధ్యక్షతన ప్రత్యేక సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి పి ఓ డబ్ల్యు జాతీయ కన్వీనర్ వి సంధ్య ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంధ్య మాట్లాడుతూ జాతీయ భారతదేశంలో ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మహిళలపై హిందుత్వ శక్తులుదాడులకు ,ఫాసిస్టుచర్యలకుపాల్పడుతున్నాయని, మహిళలపై లైంగికదాడులు, హత్యలకు కారకులైన దోషులను రక్షించేందుకు పాలకవర్గాలు పూనుకుంటున్నాయని పి ఓ డబ్ల్యు జాతీయ కన్వినర్ వి.సంధ్య పిలుపునిచ్చారు.పాలకులు అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక చర్యలకు నిదర్శనం గుజరాత్ లో బిల్కిస్ భానుపై లైంగికదాడి, ఆమె కుటుంబ సభ్యులు 13 మందిని హత్యచేసిన దోషులను రక్షించేందుకు స్వయంగా దేశప్రధాని పూనుకున్నాడని ప్రగశీలమహిళాసంఘం( పి ఓ డబ్ల్యు) కన్వీనర్ వి.సంధ్య నిందించారు.మహిళల హక్కులకోసం ఆత్మ రక్షణకోసం ఆత్మాభిమానం గౌరవం కోసం స్త్రీ,పురుష సమానత్వంకోసంపోరాడాల్సినఆవశ్యకతఉందనిఆమెపిలుపునిచ్చారు. గత 27 సంవత్సరాలుగా మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటు గడప దాటి బయటకు రాలేదని, దేశవ్యాప్తంగా అన్ని రంగాల్లో ఉన్న మహిళలపై లైంగిక దాడులు విచ్చలవిడిగా పెరిగిపోయాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీలను విద్య,ఉద్యోగ,శాస్త్ర, సాంకేతిక రంగాలకు దూరంచేసి వంటింటికి పరిమితం చేసేందుకు మనువాద సిద్ధాంతాన్ని నెత్తికెత్తుకున్న హిందుత్వ ఫాసిస్ట్ శక్తులు బిజెపి. అండతో పెట్రేగిపోతున్నాయని పేర్కొన్నారు. మహిళల రక్షణ చట్టాలు అలంకారప్రాయంగా మార్చి వేయబడ్డాయని,నూటికి కోటికి ఒకటి రెండు కేసుల్లో శిక్షలు పడినప్పటికీ వారిని విడుదల చేయించేందుకు ప్రభుత్వాలు, ప్రధాని పూనుకోవటం అత్యంత దుర్మార్గమైనదని ఆమె అన్నారు. గుజరాత్లో బిల్కిస్ భానుపై లైంగిక దాడికి పాల్పడి 13మంది కుటుంబ సభ్యులను హత్య చేసిన దోషులను జైలునుండి బయటకు రప్పించారని ఆమె వివరించారు.ముస్లిం, మైనారిటీ,ఆదివాసి,దళిత,శ్రామిక మహిళలపై నిత్యం లైంగిక దాడులు పెరిగిపోతున్నాయని విచారంవ్యక్తంచేశారు.దేవాలయాలలోనే లైంగిక దాడులకు హత్యలకు పాల్పడుతున్న సంఘటనలు జరుగుతున్నాయని ఆమె వివరించారు.పోడు భూములను బలవంతంగా గుంజుకుంటు ఈ సందర్భంలో మహిళలును టార్గెట్ చేసి అవమానానికి,దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.వెంటనే పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని,మోసం బిఆర్ఎస్ వైఖరికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.కేంద్ర రాష్ట్ర పాలకులు మహిళల ఎడల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి,చట్టాల ఎడల బాధ్యత రహిత వైఖరికి నిదర్శనమే మెడికల్ విద్యార్థి ప్రీతి హత్యని ఆమె పేర్కొన్నారు.ప్రీతి హత్యకు కారకులైన దోషులను కాపాడేందుకు ప్రయత్నం చేస్తున్నారని దోషులను కఠినంగా శిక్షించాలనిఆమెడిమాండ్.చేశారు. మంత్రులు,పార్లమెంటు సభ్యులు బిజెపి,బీఆర్ఎస్ నేతల బిడ్డలు లైంగిక దాడులకు పాల్పడిన సంఘటనలో వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా రక్షణ కల్పిస్తున్నారని ఆరోపించారు. శ్రామిక మహిళలు సమాన వేతనం కోసం స్త్రీ,పురుష సమానత్వం కోసం,మహిళలకు 50 శాతం రిజర్వేషన్ అమలు కోసం ఉద్యమించాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రగశీల మహిళా సంఘం(పి ఓ డబ్ల్యు) ప్రధాన కార్యదర్శి భయ్యా శారద, రాష్ట్ర కమిటీ సభ్యులు గుజ్జు కృష్ణ వేణి,జిల్లా గౌరవాధ్యక్షులు నోముల కళావతి,సహాయ కార్యదర్శి మోకాళ్ల సుగుణ,మున్సిపల్ కౌన్సిలర్ రేళ్ల నాగలక్ష్మి,సమ్మక్క తదితరులు ప్రసంగించారు.

## లింగపాలెం హరిహర క్షేత్రం మూడో వార్షికోత్సవంలో మానవతారాయ్‌కి శేష వస్త్రంతో సత్కారం



**సత్తుపల్లి టౌన్, మార్చి 6 (మనం న్యూస్):** సోమవారం ఉదయం వేంసూరు,లింగపాలెం గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ హరిహర క్షేత్రం మూడో వార్షికోత్సవం లో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ ని శేషవస్త్రం తో సత్కరించి అక్షింతలు వేసి ఆశీర్వదించిన ఆలయ అర్చకులు , ఆలయ కమిటీ ఛైర్మన్ నున్నా రంగారావు,సెక్రెటరీ కొత్త రంగారావు, వెల్ది ప్రసాద్,మామిడిపల్లి వెంకటేశ్వరరావు, మోరంపూడి ప్రసాద్, వెల్ది జగన్మోహన్ రావు,ఎర్రా రమేష్,ఉడతనేని శ్రీను,నున్నా చందూర్ రావు,మాచినేని నరేంద్ర,మాచినేని రాము,కొండా మల్లికార్జునరావు,గనిని సురేష్,గ్రామ సర్పంచ్ సింగపోగు పద్మా ప్రసాదరావులు.ఈ కార్యక్రమం లో ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ కౌన్సిల్ సెక్రెటరీ రావి నాగేశ్వరరావు,వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు మండలపు శ్రీనివాసరెడ్డి, ఎర్రా సత్యనారాయణ, మేడ విజయ్ బాబు,సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు ఐ.కృష్ణ,ఫజల్ రహ్మాన్ బాబా,కంభంపాటి కాంతారావు,కొమ్మెపల్లి భాజి,పసల ఏడుకొండలు,జాతీయ బిసి సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా ప్రచార కార్యదర్శి డాక్టర్ రాజబోయిన ప్రసాదరావు, మోరుబోయిన ప్రసాద్ యాదవ్,ముద్దు తదితరులు పాల్గొన్నారు.

## ఆరెగూడెంలో ఘనంగా లింగమంతుల జాతర



**నేలకొండపల్లి, మార్చి 6 (మనం న్యూస్) :** మండలంలోని ఆరెగూడెం గ్రామంలో లింగమంతుల స్వామి జాతరను యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన యాదవులు సాంప్రదాయ పద్ధతిలో మహిళల కోలాటాలు, బేరీలు, గజ్జల చప్పుళ్ళు, కత్తులు కటారుల విన్యాసం, భక్తుల జయజయధ్వానాల నడుమ జాతర అట్టహాసంగా ప్రారంభమైంది. ఓ లింగ శంభులింగ అంటూ జనం పెద్ద ఎత్తున జాతరకు తరలివచ్చారు. రెండేళ్లకొకసారి జరిగే జాతర కావడంతో భక్తులు పోటెత్తారు. కుటుంబ సమేతంగా తెల్లవారుజామునే భక్తులు గుడి వద్దకు చేరుకొని తాము మొక్కిన మొక్కలను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు చిలకల భూషయ్య, చిలకల వెంకయ్య, గోరంట్ల కృష్ణయ్య, గ్రామ సర్పంచ్ దొనకొండ రామకృష్ణ, మాజీ సర్పంచి గోరంట్ల నారాయణ, మీగడ లింగరాజు, గోళ్ళ అచ్చాలు, మారుతి సైదయ్య, గొలుసు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అంగ రంగ వైభవంగా శ్రీ మోక్ష వెంకటేశ్వర స్వామికళ్యాణం

**పాల్వంచ టౌన్, మార్చి 6 (మనం న్యూస్) :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం గుడిపాడు గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మోక్ష వెంకటేశ్వర దేవస్థానం నందు సోమవారం నాడు అత్యంత వైభవంగా అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. సుమారు రెండు వేల మంది భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణంను తిలకించారు అనంతరం కోలాటం ఆటపాటలతో ఎంతో వైభవంగా.కళ్యాణను నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు, దేవదాయశాఖ అధికారులు,అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కునంనేని సాంబశివరావు,సాబ్బీర్ పాష, బిజెపి జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ(చిన్ని),పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ధనసరి సూర్య,ఆలయ కమిటీ అధ్యక్షులు అరేం ప్రశాంత్,దేవాదాయ శాఖ ఈవో సులొచన,అధికారులు, అర్చకులు రాధాకృష్ణ రాధాకృష్ణ చారి,దత్తయ్య,నగేష్ శర్మ,పణీప్రసాద్,సంపత్ కుమార్, వాడే చంటిబాబు,బిఆర్ఎస్ నాయకులు, మంతపురి రాజు గౌడ్,కొత్తవల సత్యం, మైపతి రామలింగయ్య,వైఎస్ఆర్ టిపి నాయకులు సోయం వీరభద్రం, ముల్కనపల్లి మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి బాబు గారు,ఆదివాసి మహిళా నాయకురాలు కుంజ రమాదేవి,అరెం మహేష్,కోరేం రమేష్,సునీల్ రెడ్డి,ఆర్కె, గణేష్,కాకా శివ శంకర్ ప్రసాద్,వాడే వీరస్వామి,సోడే మధు,సోయం జంపన్న, వివిధ రాజకీయ ప్రముఖులు వ్యాపారస్తులు,మిడియ మిత్రులు,గుడిపాడు గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు

## హైమావతి మృతికి సంతాపం తెలియజేసిన కోట రాంబాబు



**ఎర్రుపాలెం, మార్చి 6 (మనం న్యూస్) :** ఎర్రుపాలెం మండలం రామన్నపాలెం గ్రామంలో బొబ్బిళ్ళపాటి మోషే తల్లి బొబ్బిళ్ళపాటి హైమావతి అకాల మరణం పొందగా వారి మృతదేహానికి ప్రముఖ వైద్యులు, జిల్లా నాయకులు డా.కోట రాంబాబు నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాంబాబు తో పాటు డీసీసీబీ డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వరరెడ్డి శీలం వెంకట్రామిరెడ్డి , జాగృతి నియోజకవర్గ ఇన్చార్జి బొబ్బిళ్లపాటి బాబురావు , ప్రశాంత్ ఉన్నారు.

# గ్రామ పంచాయతీకి ఫ్రిజర్ బాక్స్ అందించిన ద్వారకమ్మ కుటుంబ సభ్యులు

**వైరా టౌన్, మార్చి 6 (మనం న్యూస్) :**
వైరా మండలం గొల్లేనపాడు గ్రామంలో సోమవారం కాపా ద్వారకమ్మ దశ దిన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ద్వారకమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం కి ఫ్రిజర్ బాక్స్ ను అందజేశారు , ద్వారకమ్మ నేత్రములు ను ఖమ్మం నేత్ర నిది కి డొనేట్ చేసినారు. ఈ కార్యక్రమం లో. డిసిసిబి ఛైర్మన్ కురకుల నాగభూషణం, ఖమ్మం నేత్ర నిది కోఆర్డినేటర్ చిలకపాటి హనుమంతరావు, గ్రామ సర్పంచ్ మరియమ్మ, ఎంపీటీసీ కిలారు లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఆర్టీఏ మెంబర్ వల్లభనేని రామారావు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# బోడును మండలంగా ఏర్పాటు చేయాలి

**– ఇల్లందును రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించాలి – బహిరంగ సభలో జిల్లాపరిషత్ చైర్మన్ కోరం కనకయ్య**

**టేకులపల్లి, మార్చి 6 (మనం న్యూస్) :** టేకులపల్లి మండలం బోడు లో సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అనుబంధ అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు బట్టు ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు.లు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ బోడు ను మండల కేంద్రంగా నూతన మండలాన్ని ఏర్పాటు చెయ్యాలని,ఇల్లందును రెవిన్యూ డివిజన్ గా గుర్తించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్తు చైర్మన్ కోరం కనకయ్య. సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బోడు పరిధిలో అధిక శాతం ఆదివాసి గిరిజన ప్రజలు నివసిస్తున్నారని, మండల ఏర్పాటు ఇక్కడి ప్రజల కోరికన,ప్రజల అభిప్రాయం ప్రకారం ప్రభుత్వం వెంటనే బోడు ను మండలంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ తో పాటు వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో గత సంవత్సర కాలం నుండి అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టామని, ఐనా ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేదని విమర్శించారు. అలాగే ఇల్లందును రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. బోడు మండలంగా ఇల్లందును రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని కాలయాపిన జరిగిన కొద్ది మండల వ్యాప్తంగా పాదయాత్ర కార్యక్రమాలు నిర్వహించనున్నందున ప్రజలు పెద్దయెత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ప్రజలంతా ఒక్కటిగా నడిచి బోడు. మండలాన్ని సాధించుకొనే వరకు పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ బాహిరంగసభలో టేకులపల్లి ఎంపీపీ భూక్యా రాధ, కాంగ్రెస్ జిల్లా నాయకులు లక్కీనేని సురేందర్,సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఇల్లందు మండల సహాయ కార్యదర్శి చింత ఉదయ్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు మేకల వినోద్, అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు ఎట్టి నరసింహారావు, రామచంద్రు, ఎంపీటీసీ ఊకే రామకృష్ణ సర్పంచులు ఇరప లక్ష్మీనారాయణ, ఈసాల ఉపేందర్, మాడె మదు, అరుణోదయ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిరంజీవి, కోడి శ్రీరాములు, అరుణోదయ జిల్లా నాయకులు కాంతారావు, న్యూ డెమోక్రసీ నాయకులు పూనం సమ్మయ్య, వజ పాపయ్య, ఈసం సూరయ్య, మాజీ ఎంపీటీసీ పుణెము బొర్రయ్య, కల్తీ స్వామి మల్లెల పొట్టయ్య, ముడిగనరసింహారావు,కీసరవెంకటేశ్వర్లు.సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు, అఖిలభారత రైతు కూలీ సంఘం( ఏఐకేఎంఎస్) టేకులపల్లి మండల కార్యదర్శి ఎట్టి నర్సింహా రావు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యో రైతన్నలారా మీకు ఎంత కష్టం వచ్చింది

**– సాగర్ కాల్వ పైనే నిరాహార దీక్షకు దిగిన రైతన్నలు**

**– రైతన్నలకు మద్దతుగా సర్పంచ్ ఉపేందర్, సర్పంచ్ మర్రి తిరుపతిరావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం గిరి**

**– ఉదయం 10 గంటల నుంచి 6 గంటల వరకు ఎన్ఎస్పిడీఈని కాలవపై నిర్బంధించిన రైతులు**

**బోనకల్, మార్చి 6 (మనం న్యూస్) :** ఎన్ఎస్పి అధికారుల మాటలు నీటి మూటలుగానే మిగులుతున్నాయి తప్ప రైతన్నలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా కార్యరూపం దాల్చిన దాఖలాలు లేవు. అందుకు నిదర్శనం ఆదివారం బోనకల్ బ్రాంచ్ కెనాల్ పరిధిలోని ఆళ్లపాడు,నారాయణపురం మైనర్లకు నీటి సమస్య తీవ్రంగా ఉందనీ గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు దీక్ష చేసిన విషయం తెలిసిందే.ఇదే విషయమై డిఈ ఆల్లపాడు మైనర్ కాలవను కూడా సందర్శించడం జరిగింది.అదే సమయంలో నీటి సమస్యా లేకుండా పంపిణీ చేస్తామని హామీ కూడా స్థానిక సర్పంచ్,రైతులతో ఇవ్వడం జరిగింది.కానీ ఆ హామీ తూతూ మంత్రముగా ఆ ఒక్క క్షణం వారిని శాంతింప చేసే విధంగా మాట్లాడటం తప్ప రైతులకు కనీసం నీటి చుక్క ఇచ్చిన దాఖలాలు లేవు. సోమవారం నీరు వస్తుందని గంపడే ఆశతో ఎదురుచూస్తున్న రైతన్నలకు మళ్ళీ నిరాశే ఎదురయింది.ఆగ్రహించిన రైతన్నలు సాగరు కాలువపై నిరసనకు దిగారు ఉదయం పది గంటలకు నుంచీ నీరందక పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెల్లిన క్షేత్ర పర్యటనలో ఉన్న ఎన్ఎస్పి ఎస్ ఈ నర్సింగ్,ఈఈ శంకర్ నాయకులు ముష్టికుంట్ల నుండే వెనుతిరిగారు.అప్పటికే అక్కడికి వెళ్లిన డిఈ నాగబ్రహ్మం ను రైతులు చుట్టుముట్టారు,ఇచ్చిన హామీ నెరవేర్చలేదని ఆయన పై మండిపడ్డారు.డిఈ నాగబ్రహ్మ అక్కడినుంచి వెళ్తున్న సమయంలో మాకు సరైన సమాధానం చెప్పే వరకు ఇక్కడి నుంచి వెల్లబోనివ్వమని అతని కారు చక్రాల వద్ద రైతులు పడుకున్నారు. తమకి స్పష్టమైన హామీ వచ్చేంతవరకు ఇక్కడ నుంచి కదిలేది లేదని రైతుల మొండికేసుకుని అన్నం నీళ్లు మాని అక్కడే పడిగాపులు కాశారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆల్లపాడు సర్పంచ్ మర్రి తిరుపతిరావు మాట్లాడుతూ ఆల్లపాడు మైనర్ కు 39 క్యూసెక్కుల నీరు రావాల్సి ఉందని కనీసం ఒక క్యూసెక్కు నీరు కూడా వచ్చిన దాఖలాలు లేవని రూపాయిలో పావలా వంతు కూడా భూములు తడవనీ పరిస్థితి నెలకొందని పలుసార్లు అధికారులు దృష్టికి తీసుకువెల్లిన వారు చేతులెత్తేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.రావినూతల సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ ఏకంగా సాగర్ మోరీలపై పడుకొని తమ నిరసన వ్యక్తం చేశారు.నారాయణపురం మైనర్ కింద పంటలు ఎండిపోతున్నాయని కనీసం అధికారులు పలుసార్లు వారి దృష్టికి తీసుకువచ్చిన చెవిటోడు ముందు శంఖం ఊదినట్లు ఉందే తప్ప వారు నీటి సమస్య పరిష్కారం చేయడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బోనకల్ బ్రాంచ్ కెనాల్ పరిధిలో సాగర్ నీటి సమస్య పై జిల్లా మంత్రి,చైర్మన్ చొరవ తీసుకొని నీటి సమస్య పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.రైతులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు డిఈ నాగబ్రహ్మంను నిర్బంధించడం జరిగింది.సమస్యను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో మూడు రోజులు అదనంగా ఇస్తామని వారు రైతులకు హామీ ఇవ్వడంతో నాగబ్రహ్మమును సాయంత్రం 6 గంటలకు సమయంలో వదిలేయడం జరిగింది. రైతన్నలకు మద్దతుగా సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ రైతు సంఘం నాయకులు ఎం గిరి మాట్లాడుతూ ఇదే అదునుగా భావించిన ప్రైవేటు దళారులు పచ్చి మొక్కజొన్నని కొంటామంటూ రైతులు వద్దకు రావడం గమనార్హం. రైతులు చేసేదేం లేక తమ పంటను చివరికి చేను మీదే పచ్చి కంకులను అమ్ముకునే దుస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పచ్చి మొక్కజొన్న ఎకరానికి 12 నుంచి 15 క్వింటాలు మాత్రమే దిగబడి వచ్చిన రైతులకు మరే దారి లేక లాభం ఉండకపోయినా అమ్మే పరిస్థితి ఏర్పడింది. సుమారు ఒక ఎకరం మొక్కజొన్న సాగుకి 40 వేల రూపాయలు పెట్టుబడి ఖర్చులు అయ్యాయని అదే ఎండు మొక్కజొన్న అమ్మితే ఎకరానికి 20 నుంచి 25 క్వింటాలు వస్తుందని కనీసం పెట్టిన పెట్టుబడి ఖర్చులు వస్తాయనుకున్నామని కానీ ఈ నీటి ఏద్దడితో తీవ్రంగా నష్టపోతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆళ్లపాడు సర్పంచ్ మరి తిరుపతిరావు రావినూతల సర్పంచ్ కొమినేని ఉపేందర్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వేమూరి ప్రసాద్ రావినూతల నారాయణపురం ఆళ్లపాడు రావినూతల రైతులు అజ్మీర వెంకటేశ్వర్లు అజ్మీర రామకృష్ణ అజ్మీర శ్రీను కొనకాల శ్రీను మంగయ్య తాలూరి రవి అజ్మీర నాగరాజు చేబ్రోలు కిషోర్ తాళ్లూరి అనిల్ బానోత్ దేవి సింగ్ లావూరి బాబు వెంకట్రావు లావూరి కృష్ణ గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పేదవారి జీవితాల్లో వెలుగులు నింపడమే సీఎం కేసీఆర్ ముఖ్య లక్షణం

**– కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన జెడ్పీ చైర్మన్**



**మధిర, మార్చి 6 (మనం న్యూస్) :** తెలంగాణ కంటి వెలుగు కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా రాష్ట్రంలోని సంపూర్ణ అందత్వ నిర్మూలన లో భాగంగా పేదవాళ్ల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం మండల పరిధిలోని నిదానపురం గ్రామపంచాయతీ నందు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు సర్పంచ్ బాధాకృష్ణారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ముందుగా సర్పంచ్ బాలకృష్ణారెడ్డి చెప్పి చైర్మన్ లింగాల కమలరాజు,ఎంపీపీ లలితాలను సాదరంగా స్వాగతం పలికే సాలవుతో సత్కరించారు. జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ అవకాశాన్ని గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని , పేదవాళ్ల జీవితంలో వెలుగులు నింపాలనే ముఖ్య లక్ష్యంతోనే కంటి వెలుగు కార్యక్రమాన్ని తెలంగాణ వ్యాప్తంగా సీఎం కేసీఆర్ ఆదేశాలతో నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఎంపీపీ మెండం లలిత వెంకయ్య ,సర్పంచి భాధాకృష్ణారెడ్డి, సెక్రెటరీ హరి, డాక్టర్ వెంకటేష్, టిఆర్ఎస్ నాయకులు కరివేద వెంకటేశ్వరరావు, కరివేద సుధాకర్ రావు, ఏఎంసి మాజీ చైర్మన్ చిత్తూరు నాగేశ్వరరావు, రావూరి శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ మరియమ్మ , మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్, ఆప్తో మెటీస్టర్ పులిపాటి వినయ్, ఆరోగ్య సిబ్బంది, ఆశాలు, నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు కలెక్టర్ అనుదీప్ హోలీ శుభాకాంక్షలు



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 6 (మనం ప్రతినిధి) :** జిల్లా కలెక్టర్ అనుదీప్ జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు ఎంతో ఆనందంగా సంతోషంతో పండుగను జరుపుకోవాలని ఆయన చెప్పారు. ఈ రంగుల హోలీ ప్రతి ఇల్లు ఆనందమయం కావాలని చెప్పారు. హోలీ ఆడిన తర్వాత కాలువలు, చెరువులు, నదులు వాగులు, వంకలకు ఈతకు వెళ్ళద్దని, సరదా మాటున ప్రమాదం పొంచి ఉందని, తల్లిదండ్రులు పిల్లలను ఈతకు వెళ్లకుండా నియంత్రణ చేయాలని ఆయన సూచించారు.

# అంగన్వాడీల్లో ఆరోగ్య లక్ష్మిపై అవగాహన



**వైరా టౌన్, మార్చి 6 (మనం న్యూస్) :** గర్భిణీ స్త్రీలు టీకాలు తప్పనిసరిగా తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్ కే బిజాన్బి అన్నారు.సోమవారం మండల పరిధిలోని కొండకొడిమ గ్రామ అంగన్వాడి -2 టీచర్ సిహెచ్ సునిత ఆధ్వర్యంలో ఆరోగ్య లక్ష్మి పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు టీకాలు,పిల్లల బరువులు,ఎత్తులు పై తల్లులకు అవగాహన కల్పించి,తక్కువ బరువు ఉన్న పిల్లల పట్ల శ్రద్ధ తీసుకోవాలని తల్లులకు సూచించారు.అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాల్లో భాగంగా మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొంతెబోయిన శ్రీనివాసరావు,ఏఎన్ఎం లు ఆశా వర్కర్లు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులను తనిఖీ చేసిన కలెక్టర్

**ఖమ్మం, మార్చి 6 (మనం బ్యూరో) :**
రఘునాథపాలెం మండలం వివి. పాలెం, కొణిజేర్ల మండలం తణికెళ్ల లోని రేషన్ షాపులను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సోమవారం ఆకస్మిక తణిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రేషన్ షాపుల్లో నిల్వలు, పంపిణీ, ప్రారంభ నిల్వల వివరాలను పరిశీలించారు. రేషన్ కొరకు వచ్చిన వినియోగదారులతో మాట్లాడుతూ, సమయానికి రేషన్ అందుతున్నది లేనిది, తూకం సక్రమంగా ఉంటున్నది, లేనిది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంపిణీ ప్రక్రియలో ఏమైన సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. నిల్వ వివరాలు, అందించే రేషన్, ఉచితంగా అందిస్తున్నది పట్టికలో పొందుపర్చి, వినియోగదారులకు కన్పించేలా స్పష్టంగా వివరాలు బోర్డులో ప్రదర్శించాలని కలెక్టర్ చౌక దుకాణాల డీలర్లను ఆదేశించారు. రేషన్ పంపిణీలో పారదర్శకంగా ఉండేందుకు గాను లబ్ధిదారుడు స్వయంగా వచ్చి రేషన్ తీసుకునే విధానం ద్వారా పంపిణీ ప్రక్రియ జరుగుతుందని ఆయన తెలిపారు. రేషన్ ఇస్తున్న తీరును కలెక్టర్



పరిశీలించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ సోములు, అధికారులు తదితరులు ఉన్నారు.

# సీఎం కేసీఆర్ పాలన శ్రీరామరక్షగా దేశం భావిస్తుంది

**– మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అవడం ఖాయం**
**– దీన్ని ఆపడం ఎవరి తరం కాదు**
**– సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య**



**సత్తుపల్లి టౌన్, మార్చి 6 (మనం న్యూస్):**
సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య.

– మంగళవారం కందుకూరు శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఎద్దుల బల ప్రదర్శన, కబడ్డీ పోటీలు క్రీడాస్థలాలకు సత్తుపల్లి నుండి కార్లు ర్యాలీ.
– ర్యాలీలో పాల్గొననున్న రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి , వద్దిరాజు రవిచంద్ర .
– సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి 50 కోట్ల రూపాయలు ఎస్టీఎఫ్ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి ధన్యవాదాలు.
– అదేవిధంగా ఖమ్మం బిఆర్ఎస్ బహిరంగ సభ ప్రాంగణంలో సత్తుపల్లి మున్సిపాలిటీ 30 కోట్లు తల్లాడ మేజర్ పంచాయతీకి 10 కోట్లు కల్లూరు మేజర్ పంచాయతీ 10 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి ధన్యవాదాలు.
– కేటీఆర్ హామీతో 30 కోట్లు , కేసిఆర్ హామీతో 30 కోట్లు మరో 40 కోట్లు , సింగరేణి నుండి 100 కోట్లతో సత్తుపల్లి పట్టణ అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం కృషి చేసింది.
– సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామంలో జయ మంగళం ట్రస్ట్ హాస్పిటల్ కి వచ్చిన సందర్భంగా మంత్రి హరీష్ రావు హామీ ఇచ్చిన రోడ్లు నిర్మాణ పనులకు జీవో జారీ.
– వ్యక్తిగతంగా ఎవరు అభివృద్ధి చేయలేరు ప్రజా ప్రతినిధులుగా ప్రభుత్వ సహకారంతో ప్రతి ఒక్కరు ప్రజా సేవలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధునికి సహకారం అందిస్తుంది.
– స్థానిక సంస్థలను బలవపత్రం చేయాలని జనవరి 18న బహిరంగ సభలో ప్రతీ గ్రామపంచాయతీ 10 లక్షల రూపాయలు ప్రకటించి సర్పంచులకు తోడ్పాటునిస్తూ హామీ ఇచ్చి నెల రోజుల్లో నిధుల విడుదల జీవోను ఇచ్చిన గొప్ప ముఖ్యమంత్రి కేసీఆర్ .
– నియోజకవర్గంలో 65 కమ్యూనిటీ హాల్ లను మంజూరు చేయించుకుని శంకుస్థాపన చేసుకున్నాం.
– శుభకార్యాలకు అన్ని మౌలిక అవసరాలకు ఉపయోగపడేలా వేదికతో కూడిన కమ్యూనిటీ హాల్ల నిర్మాణం.
– ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సర్పంచులను బిఎంఎఫ్టీ నిధులతో ఎంపీటీసీలను, వార్డు కౌన్సిలర్ల ప్రతిపాదనలతో పనులనూ చేసి కౌన్సిలర్లను గౌరవించుకున్నా.
– వ్యక్తిగత అవసరాల కోసం చాలామంది చాలా రకాలుగా విమర్శిస్తున్నారు
– పార్టీ విధానానికి సిద్ధాంతానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు ఉండాలి.
– ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి సమయాను గుణంగా అవకాశం వస్తుంది. నాకు కూడా ఎమ్మెల్యేగా సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల దీవెనలతో మూడుసార్లుగా అవకాశం వచ్చింది.
– బిఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమం చూసే పార్టీ.
– దేశంలోని రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుంది
– మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అవడం ఖాయం. దీన్నెవరూ ఆపడం ఎవరి తరం కాదు.
– అధికారపక్షం ప్రతిపక్షం వచ్చే ఎన్నికల్లో పాలు నీరుగా వేరువేరుగానే ఉంటాయి.
– గెలుపు మాత్రం బిఆర్ఎస్ పార్టీ పక్షానే ఉంటుంది.
– ఈనెల 20 లోపు మంత్రి హరీష్ రావు చే కల్లూరు పెనుబల్లిలో ప్రభుత్వ హాస్పటల్ నిర్మాణాలకు శంకుస్థాపనలు.
– ప్రజాప్రతినిధులుగా సర్దుబాటితో ధోరణిని వ్యవహరిస్తూ ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ పోవాలి.

# ఒకేషనల్ కాలేజీలో యానివర్స్ డే వేడుకలు

**– యువత ఉన్నత శిఖరాలకు ఎదగడమే లక్ష్యం – కాలేజీ ప్రిన్సిపాల్ కీసరి రమేష్**

**ఆళ్లపల్లి, మార్చి 6 (మనం న్యూస్) :**
మండల కేంద్రంలోని మర్కోడు అక్షర శ్రీ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో 11వ యానివర్సరీ డే కాలేజీ ప్రిన్సిపల్ డైరెక్టర్ కీసరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2012నుండి గత 11 సంవత్సరాలు గా మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన గిరిజననేతర విద్యార్థి విద్యార్థినిలకు వృత్తివిద్య కోర్సు ద్వారా విద్యను అభ్యసించిన 100కు పైబడి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఉద్యోగ అవకాశాలు పొందడం జరిగిందని ఇలాంటి అవకాశాన్ని పరిసర ప్రాంత విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు, ఈ కార్యక్రమంలో జూనియర్




లెక్చరర్స్ వైస్ ప్రిన్సిపల్ ఈసం భాను ప్రసాద్, బాలరాజ్, పాయం రమేష్, వాసం కరుణ, కీసరి భాస్కర్, విద్యార్థి విభాగం నుంచి అంబోజు ప్రవీణ్ పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయండి..





**కరకగూడెం, మార్చి 6 (మనం న్యూస్):** కరకగూడెం మండలం పంచాయతీ పరిధిలోని బుర్దారం అటవీ ప్రాంతంలో వెలసిన సువర్ణగిరి జ్వాలా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించబడుతుందని ఆలయ కమిటీ పోలేబోయిన శంకర్ పూజారి రవి తెలిపారు. అతి ప్రాచీనమైన దేవస్థానం నందు ప్రతి ఆట హోలీ పర్వదినం పురస్కరించుకొని లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని దేవుని కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించాలని వారు కోరారు. పూజా కార్యక్రమం వివరాలు...
1.7-3-2023 మంగళవారం నాడు తిరువంజనం అలంకరణ సేవ ఎదుర్కోలు మహోత్సవం మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం.
2.8-3-2023 బుధవారం నాడు ఉదయం లక్ష్మీనరసింహస్వామి హోమం గరుడ వాహనంలో ఊరేగింపు.
3.9-3-2023 గురువారం నాడు నిత్య హోమం,
4.10-3-2023 శుక్రవారం నాడు నిత్య హోమం, సహస్త్ర లక్ష్మి హోమం
5.11-3-2023 శనివారం నాడు.తి రువంజనం,అలంకరణ సేవ, తెప్పోత్సవం నిర్వహించబడును.
6.12-3-2023 ఆదివారం నాడు వసంతోత్సవం చక్రతీర్థం, రోజా పాట ఉద్వాసన, ఉయ్యాల సేవ, తో జాతర ముగుస్తుందని ఆయన తెలిపారు. ప్రశాంతమైన అటవీ ప్రాంతంలో నది జలాల స్థిరపడిన జ్వాలా నరసింహస్వామి కళ్యాణ మహోత్సవాన్ని తరలివచ్చి దేవుడు ఆశీస్సులు పొందగలరు..

# ఏ రంగం అభివృద్ధికైనా మహిళ పాత్ర కీలకం..

**– స్నానాల లక్ష్మీపురం గ్రామంలో ..**
**ఘనంగా మహిళా దినోత్సవ వేడుక..**



**వైరా, మార్చి 6 (మనం న్యూస్) :**
సమాజంలో అన్ని రంగాల అభివృద్ధిలో మహిళా కీలక పాత్ర పోషిస్తుందని స్నానాల లక్ష్మీపురం సర్పంచ్ అమ్మిక రామారావు ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ పేర్కొన్నారు.. వైరా మండల పరిధిలోని స్నానాల లక్ష్మీపురం గ్రామపంచాయతీ పాలక కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్యక్రమాన్ని నిర్వహించారు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆర్ భారతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ స్త్రీ సృష్టికి మూలమని... కనిపించే దేవతైన ఆమె పై అరాచక శక్తులు లైంగిక దాడికి పాల్పడటం తీవ్ర ఆవేదన నింపుతుందన్నారు.. సమాజంలో స్త్రీ పూజింపబడాలంటే పురాణాలతో పాటు స్వాతంత్రోద్యమంలో ఆమె పాత్ర పై అవగాహన తెచ్చుకోవాలన్నారు .ఈ సందర్భంగా పంచాయతీ పాలకవర్గ మహిళా సభ్యులను వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారిని గ్రామ కార్యదర్శి భారతి తో పాటు సర్పంచ్ ఉప సర్పంచ్ లో శాలువా కప్పి మహిళా దినోత్సవం షీల్ అందజేసి ఘనంగా సత్కరించారు సభ్యులు కొనకాల వెంకటేశ్వర్లు బొల్లం సుజాత బాలబోయిన స్వరాజ్యలక్ష్మి మాదాసు కల్పన ఫీల్ అసిస్టెంట్ మల్లు సువర్ణలత గ్రామదీపిక విజయలక్ష్మి అంగన్వాడి టీచర్ మంజుల రేషన్ డీలర్ కృష్ణవేణి ఏఎన్ఎంలు ఆదిలక్ష్మి కవిత ఆశ వర్కర్ కృష్ణవేణి రాజేశ్వరి దివ్య లక్ష్మి లను ఘనంగా సన్మానించారు.

# వారితో ప్రాణహాని ఉంది

– పోలీసులను కూడా భయభ్రాంతులకు గురి చేస్తున్నారు
– భూ ఆక్రమణలతో రైతుల గగ్గోలు

**భద్రాచలం, మార్చి 6 (మనం న్యూస్) :** భద్రాచలం ఏజెన్సీలో భూ ఆక్రమణలు రోజు రోజుకు పెచ్చు మీరి పోతున్నాయి. ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలు అయితే పర్వాలేదు కానీ ఏకంగా పట్టా భూములలో సైతం కొందరు ఆదివాసీలు గుడిసెలు వేస్తుండడంతో రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారు. పట్టా పాసు పుస్తకాలు ఉన్నవారు సైతం ఆ భూమి తమది అని నిరూపించుకోవడానికి కోర్టు మెట్లు ఎక్కాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇటువంటి సంఘటనతోనే హైకోర్టును ఆశ్రయించి తమ భూమిని తాము దక్కించుకున్న ఏ క్షణాన ఏమి జరుగుతుందోనని, తమకు ఆదివాసీల నుండి ప్రాణహాని ఉందని సోమవారం సాయంత్రం స్థానిక రెడ్డి సత్రంలో ముగ్గురు రైతులు విలేకరుల సమావేశం నిర్వహించి తమ గోడును వివరించారు. భద్రాచలం సర్వేనెంబర్ 50/2పి ఈ లో రాసాల మధుబాబుకు 2 ఎకరాలు, సర్వే నెంబర్ 50/2పి ఉ లో రాసాల కనక దుర్గ కు రెండు ఎకరాలు, సర్వే నెంబర్ 50/2పి ఈ 1 లో కొరకాసు అన్నపూర్ణ కు ఒక ఎకరం, సర్వే నెంబర్ 50/2పి ఊ లో రాసాల రమాదేవికి ఒక ఎకరం పట్టా భూమి ఉంది. అయితే ఈ మధ్య కాలంలో కాళీ స్థలాలలో కొందరు ఆదివాసీలు గుడిసెలు వేసి ఆక్రమించుకోవడంలో భాగంగా... పై సర్వే నంబర్స్ భూమిలో కూడా గుడిసెలు వేయడంతో పట్టాదారులు కంగుతిన్నారు. ఇది సివిల్ మేటర్ కావడంతో కోర్టు నుండి ఆదేశాలు ఉంటే కానీ మేము ఏమి చేయలేమని స్థానిక పోలీసులు తెలపడంతో, పై నలుగురు రైతులు హైకోర్టు ను ఆశ్రయించి వారి భూమిని వారికి అప్పగించాలిసిందిగా తహసీల్దార్ కు,



పోలీస్ ప్రొటెక్షన్ కల్పించాలసిందిగా పోలీస్ లను కోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. దీంతో భద్రాచలం పోలీసులు కోర్ట్ ఆదేశాలు గౌరవిస్తూ రైతులు భూమిని వారికి అప్పచెప్పారు. ఈ సమయంలో ఆదివాసీలు పోలీసులను అడ్డుకోవడం కూడా జరిగిందని విలేఖరుల సమావేశంలో రైతులు పేర్కొన్నారు. ఆదివాసీలతో తమకు ప్రాణ హాని ఉందని, పోలీస్ లు తమకు రక్షణ కల్పించాలని వారు కోరారు. పోలీస్ లను సైతం ఆదివాసీలు లెక్క చేయడం లేదని, ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ లు మా భూమివిగా పేర్కొంటూ ఆదివాసిలు గుడిసెలు వేసి మా భూమిని ఆక్రమించుకోవాలని చూశారని వారు ఆరోపించారు. విలేకరుల సమావేశంలో రైతులు రాసాల మధుబాబు, రాసాల నాగేంద్ర బాబు, రాసాల కనకదుర్గ, కొరకాసు అన్నపూర్ణ, రాసాల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

– సీనియర్ సివిల్ జడ్జి అరుణ కుమారి

**సత్తుపల్లి, మార్చి 6 (మనం న్యూస్) :** మహిళలు అన్ని రంగాలలో ముందుంటూ మహిళా శక్తిగా ఎదగాలని సత్తుపల్లి సీనియర్ సివిల్ జడ్జి అరుణకుమారి అన్నారు. సోమవారం సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అమ్మాయిలు చదువుకొని చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రతి ఇంటి నుండి మహిళలకు గౌరవం లభించాలని ఆమె సూచించారు. మహిళలు తమను తాము రక్షించుకునే విధంగా ధైర్యం అనే కవచాన్ని ఏర్పరచుకోవాలని ఆమె సూచించారు. అన్ని రంగాలలో మహిళలు ముందుండాలని ఆ విధంగా చట్టాలపై అవగాహన కలిగి ఉండి చైతన్యవంతులు కావాలని కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సోమవారం ఉదయం నుండి డిపోలోని మహిళా ఉద్యోగులకు, ముగ్గుల పోటీలు, ఆటలు మరియు పాటల పోటీలు నిర్వహించారు విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో అత్యధిక ఈ పీకే సాధించిన ముగ్గురు కండక్టర్లు జి



వరలక్ష్మి, కే రేణుక, ఏ శ్రీదేవి శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా గత 15 సంవత్సరాలుగా ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించే కమ్యూటర్స్ అయిన వారు పి జయలక్ష్మి, టి శారద, సునీత ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీ, ఆఫీస్ సూపర్నెంట్ జయరాజు, ఏఎంఎఫ్ వెంకట నారాయణ, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పరిశీలన

**పాల్వంచ టౌన్, మార్చి 6 (మనం న్యూస్) :** పాల్వంచ లోని నవభారత్ పరిసర ప్రాంతం లో నిర్మాణ దశ లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ల పరిశీలన కు బీజేపీ జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ మరియు పార్టీ బృందం కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించారు.బీజేపీ పార్టీ రాకను ముందే పసి గట్టిన స్థానిక అధికారులు డబుల్ బెడ్ రూమ్ లకు వెళ్లే గేటుకు తాళం వేశారు.అనంతరం పాల్వంచ దమ్మపేట సెంటర్లో బీజేపీ జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ పాల్వంచ నవభారత్ వద్ద ఇంకా పూర్తి గాని డబుల్ బెడ్ రూమ్ లకు సుమారు ఆరు వేల దరఖాస్తు లు వస్తే స్థానిక శాసన సభ్యుడు వనమా వెంకటేశ్వరావు మరియు అధికారులు అనాలోచితంగా నిర్ణయాలు తీసుకొనే అధికార పార్టీ కార్యకర్తలకు పూర్తిగా అనర్హులకు డబులు బెడ్ రూమ్ లను కేటాయించారని అన్నారు.అధికార పార్టీ నాయకులు కొందరు డబుల్ బెడ్ రూమ్ లకు లక్ష రూపాయలు వసూలు చేసినారని ప్రజలు బాహాటంగా చెపుతున్నా,ఉన్నత అధికారులు విచారణ చెయ్యకపోవడం చాల బాధాకరం అని అన్నారు.నిజమైన అర్హులను పక్కన పెట్టి అధికార పార్టీ నాయకుడి కనుసన్నల్లో జరిగిన సర్వేను తక్షణం రద్దు చేసి ప్రతి వార్డులో ప్రజల సమక్షం లో పేదలను గుర్తించి వారికే డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలని బీజేపీ డిమాండ్ చేస్తుందని అన్నారు.అసలు పూర్తి కానీ ఇళ్లకు డ్రా తియ్యడం లోనే ఈ ప్రభుత్వ డొల్ల తనం బయట పడిందని అన్నారు. కేవలం ఈ నియోజకవర్గం లో దళిత బంధు కు డబ్బులు తీసుకున్న వనమా కుటుంబం డబ్బులు ఇచ్చిన వారు అడగటంతో ఆ డబ్బులకు బదులు డబుల్ బెడ్ రూమ్ లు దొడ్డి దారిన కేటాయించారని అన్నారు. ప్రస్తుతం కట్టే డబుల్ బెడ్ రూమ్ లు కూడ పూర్తిగా నాణ్యత లోపం గా నిర్మాణం అవుతున్నాయి అని అట్టి విషయం



మీద కూడ జిల్లా కలెక్టర్ విచారణ చెప్పట్టాలని బీజేపీ పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు.బీజేపీ పార్టీ తరుపున జిల్లా కలెక్టర్ గారిని ఒక్కటే డిమాండ్ చేస్తున్నాం పాల్వంచ లోని పేద ప్రజలను గుర్తించి వారికే డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలని అదేవిధంగా తప్పుడు జాబితాను తయారు చేసిన అధికారుల మీద విచారణ జరిపి చర్య తీసుకోవాలని కోరుతున్నాము లేని యడల పాల్వంచ లో డబుల్ బెడ్ రూమ్ లకు నిజమైన అర్హుల కోసం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని తెలియచేస్తున్నాము.ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి శ్రీనివాస్,బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు,పట్టణ అధ్యక్షులు మనుపూరి ప్రభాకర్,లక్ష్మిదేవి పల్లి మండల అధ్యక్షులు రావేందర్,ఎస్సి మోర్చ నాయకులు కటికల రంజిత్,మాలోత్ ప్రశాంత్,లక్ష్మణ్,హరి హరన్,విజయ్ పాల్గొన్నారు

## సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు సోదరుడు ఉపేందర్ సంతాప సభ

**తిరుమలాయపాలెం, మార్చి 6 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన సిపిఐ (ఎంఎల్) న్యూ డెమొక్రసీ ఖమ్మం జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు గారి సోదరుడు తిమ్మిడి ఉపేందర్ సంతాప కార్యక్రమం ఈరోజు బచ్చోడు గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపేందర్ చిత్రపటానికి న్యూడెమొక్రసీ నాయకులు పూల మాలలతో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ జిల్లా నాయకులు తేజ్యా, మచ్చా నాయక్ ,వారి చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడుతూ కామ్రేడ్ ఉపేందర్ బచ్చోడు గ్రామములో పార్టీలకతీతంగా మంచితనానికి మారుపేరుగా గ్రామంలో ఉన్నటువంటి అందరితోని ఐకమత్యంతో కలిసిడిగా తిరిగేటువంటి వ్యక్తి చిరునవ్వుతో అందరినీ మైమరిపించే వ్యక్తి అని వారు అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరం వారి కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ తిమ్మిడి నాగరాజు, ఎన్నెబోయిన శ్రీను,గ్రామ పెద్దలు గొర్రెపార్టీ రామచంద్రు గురవయ్య లచ్చయ్య వంగూరి రవి విద్యా కమిటీ చైర్మన్ నందిపాటి రామకృష్ణ,ఫీల్ అసిస్టెంట్ గొర్రెపార్టీ రమేష్ , సినీ డైరెక్టర్ ఏ.కృష్ణ మోహన్ వెంకన్న, శ్రీరాములు నాగయ్య తదితరులు వారి చిత్రపటానికి నివాళులర్పించారు

## ప్రకృతిలో ఆడా, మగా ఇద్దరూ సమానమే

– జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి. శ్రీనివాసరావు

**ఖమ్మం, మార్చి 6 (మనం బ్యూరో) :** ప్రకృతిలో ఆడా, మగా ఇద్దరూ సమానమేనని అయితే ఈ సమానత్వం కుటుంబం నుంచే ప్రారంభం కావాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. టి. శ్రీనివాసరావు




అన్నారు. సోమవారం ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పుట్టకోట లోని కస్తూర్బా పాఠశాలలో నిర్వహించిన మహిళా న్యాయ చైతన్య సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆడ మగ అనే భేదం చట్టపరంగా లేదని అందరూ సమానులేనని అన్నారు. విద్యార్థి దశనుంచే ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాన్ని సాధించడానికి కృషి చేయాలని ఉద్బోధించారు. పేదరికం మనిషిని బాధ పెట్టకూడదని, ఉన్నదాంట్లో సంతృప్తి చెంది ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. సమాజంలో జీవించేటప్పుడు ఎవ్వరూ ఇతరుల వస్తువులను కానీ ధనాన్ని కానీ ఆశించవద్దని నిజాయితీగా నిలబడాలని పిలుపునిచ్చారు. విద్యాభ్యాస దశలో విద్యార్థులు మానసిక శారీరక ఆరోగ్యం పై దృష్టి సారించాలని అన్నారు. పిల్లలందరూ తల్లిదండ్రుల మాట విధిగా వినాలని తల్లిదండ్రులను మొదటి గురువులుగా భావించాలని అన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తి వరకట్న నిషేధ చట్టము, బ్రూణ హత్యల నిషేధ చట్టము, అవినీతి నిరోధక చట్టం తదితరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవా సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ అబ్దుల్ జావేద్ పాషా, కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా ఎంపీపీ కంకణాల సౌభాగ్యంకు సన్మానం



**బోనకల్, మార్చి 6 (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం పురస్కరించుకొని ఎంపీడీవో బోడెపూడి వేణుమాధవ్ మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు,మహిళా అధికారులకు,ఎంపీపీ కంకణాల సౌభాగ్యం కు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో వేణుమాధవ్ మాట్లాడుతూ మహిళా సాధికారత,వాటి ప్రాముఖ్యతను వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ వీరభద్రమ్మ, పంచాయతీ కార్యదర్శి దామళ్ళ కిరణ్, పులి శాఖల అధికారులు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, మార్చి 6 (మనం ప్రతినిధి):** మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి లోని మీటింగ్ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ ఏర్పాట్లను అధికారులతో కలెక్టర్ సమీక్షించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ....అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఉదయం 9 గంటలకు ఏర్పాటు చేయాలన్నారు ప్రతి నియోజకవర్గంలో తప్పనిసరిగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గాల వారీగా మహిళా డాక్టర్లు పనిచేసే పీహెచ్సీలు ఎంపిక చేయడం జరిగిందన్నారు. మహిళా డాక్టర్ ను సన్మానించుకోవడం జరుగుతుందని తెలిపారు డోర్నకల్ నియోజకవర్గంలో కురవి, దంతాలపల్లి అలాగే మహబూబాబాద్ నియోజకవర్గంలో అయోధ్య పురం ములుగు నియోజకవర్గంలో గంగారం పాలకుర్తి నియోజకవర్గం లో తొర్రూరు ఉన్నాయన్నారు ఆయా నియోజకవర్గంలో జరిగే కార్యక్రమాలలో స్థానిక శాసనసభ్యుల ద్వారా మహిళలను సన్మానించుకోవడం జరుగుతుందన్నారు .మహిళా దినోత్సవ సందర్భంగా ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని 5 పీహెచ్సీలలో ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు.అదే రోజు మహిళలకు 8 రకాల పరీక్షల నిర్వహించడం జరుగుతుందని తెలియచెప్పారు అందుకు సంబంధించిన ఐసీ మెటీరియల్ కూడా ఆయా పీఎస్సీలకు పంపించడం జరిగిందని పిఎస్సీల పరిధిలోని గ్రామాలలో విస్తృత ప్రచారం చేయడం జరుగుతుందన్నారు మున్సిపాలిటీలలో డిఆర్డిఓ పర్యవేక్షిస్తారని మెప్మా సిబ్బంది సహకారం అందిస్తారన్నారు గ్రామీణ ప్రాంతాల్లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని అంగన్వాడీ సిబ్బందికి ఆశా కార్యకర్తలకు గ్రామపంచాయతీ సిబ్బందికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు క్రీడలు నిర్వహించడం జరుగుతుందని గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. అంతేకాక ఆయా ప్రాంతాలలో వివిధ రంగాల్లో కృషి చేసి అగ్రగామిగా నిలిచిన మహిళలను సన్మానించుకోవాల్సిన అవసరం ఉందన్నారు సమాజానికి సేవ చేసిన మహిళలను గుర్తించాలన్నారు. సర్పంచులు ఎంపీటీసీలు జర్నలిస్టులు కళాశాల పాఠశాలల ఉపాధ్యాయులు సన్మానించేందుకు చర్యలు తీసుకోవాలని 300కు పైగా ఉంటే ఫంక్షన్ హాల్ లో ఏర్పాట్లు చేయాలన్నారు.ఐ డి ఓ సి లో కార్యక్రమాన్ని నిర్వహించి మహిళ శానిటేషన్ సిబ్బందిని అటెండర్స్ను మున్సిపాలిటీ వర్కర్స్ ను సన్మానించాలన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకోవాలని ఇది మనందరి బాధ్యతగా తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్ డేవిడ్ జడ్పీ సీఈవో రమాదేవి డిఆర్డిఏ పి డి సన్యాసయ్య జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ మొదటి మహాసభ




**మహబూబాబాద్ టౌన్, మార్చి 6 (మనం న్యూస్) :** మహబూబాబాద్ టౌన్ కురవి రోడ్డు లో గల రఘు ధాబా లో ట్రైబల్ వర్కింగ్ మొదటి సమావేశం ఆదివారం జరిగింది ఈ సమావేశానికి తెలంగాణ లో ఉన్న అన్ని జిల్లాల నుంచి గిరిజన జర్నలిస్టులు రావడం జరిగింది. ఈ సమావేశానికి జర్నలిస్ట్ లక్ష్మణ్ నాయక్ అధ్యక్షత వహించారు సమావేశానికి విచ్చేసిన కాంగ్రెస్ నేత బెల్లం నాయక్ జర్నలిస్ట్ పై జరిగే మానిటరింగ్ కోసం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని మేము అధికారంలోకి వచ్చినంక మొదటగా ఆ పని పూర్తి చేస్తామని చెప్పుకోచ్చారు జర్నలిస్టు ఎవరికి భయ పడకూడదని నిస్వార్థంగా పనిచేయాలని ప్రజల పక్షాన నిలవాలని ఆయన సూచించారు. మాజీ ఎంపీ సీతరామ్ నాయక్ మాట్లాడుతూ ప్రీతి నాయక్ హత్యోదంతం ముందుకు కదలకపోవడానికి కమ్యూనిటీ ఒక కారణం అవుతుందని దేశ జనాభాలో 1961 లో ఏడున్నర శాతం ఉన్న గిరిజన జనాభా 2021 నాటికి మారలేదని ఆయన వాపోయారు ప్రజాస్వామ్యంలో ఉన్న నాలుగు పిల్లర్లలో జర్నలిజం ఒకటి అని గిరిజనులో జరుగుతున్న అన్యాయాన్ని బయట పెట్టడంలో మీరు ముందు ఉండండి నేను అన్నివేళలా మీకు అండదండగా ఉంటాననితెలిపారుఘుద్దలు మహిషా శ్రీనివాస్ రిజర్వేషన్ల గురించి మాట్లాడుతూ ప్రజలలో అసమానతలు అంతం అయిపోయే వరకు రిజర్వేషన్ అవసరం అన్నారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ మాట్లాడేవారు చాలా మాట్లాడుతారు కానీ ఆచరణలో పెట్టేవారు అరుదు, ఎక్కడ పుట్టాం ఎలా పుట్టాం ఇది ముఖ్యం కాదు ఎలా బ్రతికాం అన్నది ముఖ్యం అని జర్నలిస్టులను సూచిస్తూ అన్నారు. ప్రతి గిరిజన జర్నలిస్ట్కి తన తరపున ఐదు లక్షల మంజూరు చేస్తున్నానని నాతో పాటుగా ఎంపీ, మంత్రి అందరూ కలిసి గృహ నిర్మాణం కోసం 20 లక్షల వరకు వెచ్చిస్తం అని ఆయన హామీ ఇచ్చారు. బంజారాల ఆరోగ్య దైవం సేవాలాల్ గుడిని ఎంతో కష్టపడి పూర్తి చేస్తున్నామని దానిని జాతికి అంకితం చేయాలి అన్నది ఆలోచన అని ఆయన వివరించారు . ఈ సమావేశానికి ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాజీ ఎంపీ సీతారాం నాయక్ కాంగ్రెస్ నేత బెల్లం నాయక్ బహుజన్ టీవీ అధినేత బాలు జవాన్ భాను వెంకన్న నాయక్ హరి సునీత భాయ్ డివైగిరి జర్నలిస్ట్ పోలింగ్ సుధాకర్ అంగడి నరసయ్య డాక్టర్ కిషన్ మైస శ్రీనివాస్ ఎల్ హెచ్ పి ఎస్ నాయకుడు భీమా నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మానవుల జీవన మార్గం ‘కంటి వెలుగు‘

## – ఎంపీపీ ఈదురు రాజేశ్వరి,



**పెద్దవంగర, మార్చి 6 (మనం న్యూస్) :** కంటి వెలుగు మానవుల యొక్క జీవన మార్గమని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు, సోమవారం రోజున మండలంలోని కొరిపల్లి గ్రామంలో కంటి వెలుగు చివరి రోజు కార్యక్రమంలో ఎంపీపీ ఈదురు రాజేశ్వరి పాల్గొని రికార్డులను పరిశీలించారు, ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగపరచుకోవాలని, మానవజాతికి కంటి వెలుగు ఒక దిక్సూచి లాంటిదని కొనియాడారు, గ్రామంలో మొత్తం 680 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 145 మందికి కంటి అద్దాలను అందించారు, 87 మందికి అద్దాలను ఆర్డర్ పెట్టడం జరిగిందని తెలిపారు,అనంతరం 8 వ తేదీన మహిళా దినోత్సవం సందర్భంగా తొర్రూర్ లో జరిగే మంత్రి కేటీఆర్ బహిరంగ సభకు గ్రామ మహిళలందరూ అధిక సంఖ్యలో హాజరుకావాలని సూచించారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాజుల శోభ, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి ముజీబ్, మండల రైతు సెల్ ఉపాధ్యక్షులు దోనాల రత్నాకర్, పంచాయతీ కార్యదర్శి రజిత, డాక్టర్ కౌషిలా, సీసీ పద్మ, ఫీల్ అసిస్టెంట్ సోమిరెడ్డి, సిఎ దాకూరి చంద్రారెడ్డి, ఎడ్ల చిరంజీవి, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్

## సర్వేంద్రియానాం నయనం ప్రధానం..

### – యంపిపి గుగులోత్ పద్మావతి రవినాయక్..



**కురవి, మార్చి 6 (మనం న్యూస్) :** నేడు కురవి మండలం నారాయణపురం గ్రామం లో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన అనంతరం వారు ప్రసంగిస్తూ కంటి శుక్లాలు , కంటి చూపు మందగించిన వారందరికి ఉచిత కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందని మరియు శస్త్ర చికిత్స కొరకు పంపడం జరుగుతుంది అని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి శ్రీమతి అల్లూరి విజయ వాసురాజు , యంపి టి సి శ్రీ ధరావత్ అర్జున్ , వైద్యాదికారి డాక్టర్ అశోక్ కుమార్, ఉప సర్పంచ్ శ్రీ ధరావత్ భాస్కర్, మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మెంబర్ భరధ్వాజ్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి మవీన్ , వార్డు సభ్యులు , ఆప్తమాలజిస్ట్ పూర్ణ చందర్, డీ యి వో కౌసర్ , సౌమ్య ,హెల్త్ అసిస్టెంట్లు అనీల్ కుమార్ ,హేమలత, అరుణా దేవీ , జ్యోతి , అంగన్వాడీ టీచర్లు సునీత , విజయ లక్ష్మి , ఆశా కార్యకర్తలు పూరి , కవిత , కృష్ణవేణీ , పద్మ , గ్రామ పెద్దలు భద్రయ్య , వీరభద్ర రాజు , రూప్ సింగ్ ,రవి , కిషన్ , భూలియా , మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పెయింటింగ్ పోటీల్లో హరిపిరాల విద్యార్థి ప్రతిభ



**తొర్రూరు, మార్చి 6 (మనం న్యూస్) :** జాతీయస్థాయి పెయింటింగ్ పోటీల్లో తొర్రూరు మండలంలోని హరిపిరాల హైస్కూల్ కు చెందిన విద్యార్థి రాజు ఉత్తమ ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం ఎం.రవి తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ ఇంటర్నేషనల్ పీస్ కాంటెస్ట్ –2023 ఆధ్వర్యంలో ' ప్రపంచ శాంతి' అనే అంశంపై ఇటీవల నిర్వహించిన పెయింటింగ్ పోటీల్లో పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి కుమ్మరి రాజు వేసిన పెయింటింగ్ జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం పాఠశాల డ్రాయింగ్ మాస్టర్ నిమ్మల రవి మాట్లాడుతూ పాఠశాల నుండి విద్యార్థులు వరుసగా ఆరుసార్లు జాతీయస్థాయి పోటీల్లో బహుమతులు గెలుచుకోవడం ఆనందంగా ఉందన్నారు. రాజు వేసిన పెయింటింగ్ అంతర్జాతీయ స్థాయిలో కూడా బహుమతి గెలుచుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థి రాజును, డ్రాయింగ్ మాస్టర్ నిమ్మల రవిని ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుధాకరాచారి, శ్రీనివాస్, సంపత్, రమేష్, రాజేశ్వర్, చంద్రప్రకాష్ ,సంపత్ కుమార్, మహేందర్, శ్రీనివాసులు, తస్లీమ సుల్తానా, విజయలక్ష్మి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## శారదమ్మకు ఎమ్మెల్యే నివాళి



**మరిపెడ, మార్చి 6 (మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు సోదరి చెందిన నెమరుగొమ్ముల శారదమ్మ ఇటీవల అనారోగ్యం కారణలతో పరమపదించారు. సోమవారం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం తొండలో జరిగిన దశదిన కర్మ కార్యక్రమానికి డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరై చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్, మాజీ మంత్రి దామోదర్ రెడ్డి, తదితరులున్నారు. అనంతరం మరిపెడ మండలం కుడ్యతండా సర్పంచ్ భీమా నాయక్ సోదరుడు జాటోత్ భీమా నాయక్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందటంతో ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు.

# పౌష్టికాహారంతో మహిళా సంరక్షణ

**– ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు**



**మరిపెడ, మార్చి 6 (మనం న్యూస్):** పౌష్టికాహారంతోనే మహిళల్లో, పిల్లల్లో రక్తహీనత బెడద తొలగుతుందని, ఆహార నియమాల్లో అధికంగా చిరుధాన్యాలు ఉండేలా చూసుకోవాలని, అంగన్వాడీల ద్వారా గర్భిణులు, ఆరేళ్ల వరకు పిల్లల సంరక్షణ ప్రభుత్వమే బాధ్యతగా తీసుకుంటుందని ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, మునిసిపల్ చైర్పర్సన్ సింధూర రవి అన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించికుని సోమవారం వారు మరిపెడ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మరిపెడ క్లస్టర్ సీడీపీవో శిరీషా, బాలల సంరక్షణ అధికారి నరేష్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళల, శిశు మాసోత్సవాలు, బాలల సంరక్షణ చట్టాల అవగాహన కార్యక్రమానిక ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు. తొలుత పసి పిల్లలకు అక్షరాభ్యసం, గర్భిణులకు సీమంతం నిర్వహించారు. అనంతరం ఎంపీపీ అరుణ రాంబాబు మాట్లాడుతూ ప్రతి మహిళా పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని సమాజంలో స్త్రీలకు ఎదురవుతున్న సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు. పుట్టబోయే బిడ్డ రక్తహీనత లోపంతో కాకుండా బలంగా ఉండాలని గర్భిణీ స్త్రీలు జాగ్రత్తలు పాటించాలని వారికి సూచించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టిక ఆహారాన్ని వినియోగించుకోవాలని కోరారు. అదే విధంగా మానవ అక్రమ రవాణా చట్టాలు, నిర్మూళన చట్టాల గురించి ఆయా శాఖల అధికారులు వివరించారు. ప్రతి బిడ్డకు భూమి మీద జన్మించే హక్కు ఉందని, ఆడ పిల్ల అన్న చిన్న చూపుతో అనాధిగా భ్రుణ హత్యలకు పాల్పడటం చట్ట విరుద్ధమన్నారు. అదే విధంగా బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని, ఆ దిశగా మారు మూల పల్లెలు, తండాల్లో అవగాహన చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానవ అక్రమ రవాణ నిర్మూలన మండల కో ఆర్డినేటర్ ఎస్. కళ్యాణి, చైల్ లైన్ కన్వీనర్ ఎన్. అరుణ, స్కిల్ పిజికల్ కోఆర్డినేటర్ బీ. సౌజన్య, సఖి కన్వీనర్ పి విజయ, సూపర్వైజర్లు శ్రీలత, ఏ శ్రీదేవి, కవితా కుమారి, రాణి, విజయలక్ష్మి, సుధా, పద్మ, విజయ, ఆర్. విజయ, రాజ్యలక్ష్మి, నీరజ పాల్గొన్నారు.

# సృష్టికి మూలం 'మహిళా మణులు'

**– ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాటల పోటీలు**

**– విజేతలకు బహుమతులు అందజేత**



**పెద్దవంగర, మార్చి 6 (మనం న్యూస్) :** సృష్టికి మూలం మహిళా మణులే అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య అన్నారు, సోమవారం రోజున మండలంలోని చిట్యాల గ్రామంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ లో పాల్గొన్న మహిళలకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ట్రస్ట్ కోఆర్డినేటర్ పంజా కల్పన ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులను అందించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య మాట్లాడుతూ 8వ తారీఖున తొర్రూర్ లో జరిగే మహిళా దినోత్సవం బహిరంగ సభను విజయవంతం చేయాల్సిందిగా ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో మహిళా మణులు పాల్గొనాలని, బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా ఐటి శాఖ మంత్రి కేటీఆర్ వస్తున్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో సిసి సుధాకర్, ట్రైనర్ శ్రీలత, జడ్పీఎస్ఎస్ విద్యా కమిటీ చైర్మన్ ఆకుతోట జ్యోతి, సీఏ అనపురం మమత, మొగులగాని హరీష్ పాల్గొన్నారు,

# గ్లోబల్ పాఠశాలలో ఫేర్వేల్ వేడుకలు

**– క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు : డైరెక్టర్ జర్పుల కాలునాయక్**



**మరిపెడ, మార్చి 6 (మనం న్యూస్):** విద్యతో ప్రపంచ స్థాయి గుర్తింపు, ఆర్థిక స్థిరత్వం, విజ్ఞానం పెంపొందుతాయని, విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాలిక ప్రకారంగా చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని గ్లోబల్ మోడల్ స్కూల్ పాఠశాల డైరెక్టర్ జర్పుల కాలునాయక్ అన్నారు. సోమవారం పాఠశాలలోని తొమ్మితో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పదో తరగతి ఉన్నత చదువులకు తొలి మెట్టు వంటిదని, ఇక్కడ సరైన మార్గం ఎంచుకుంటే భవిష్యత్ బంగారు మయమవుతుందన్నారు. పది పరీక్షలకు నెల రోజులు గడువు ఉండటంతో ప్రతి విద్యార్థి సమయ సారిని అనుసరించి పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. ప్రతి విద్యార్థికి బాల్య దశలో పదో తరగతి ఎన్నో స్మృతులను పంచుతుందని, తొమ్మిదో తరగతి విద్యార్థులు తమ సీనియర్లకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులు ఆట పాట నిర్వహించిన కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు షేక్ అఫ్జల్, కరస్పాండెంట్ బెన్ని థామస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పెరక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ముద్దసాని సురేష్



**తొర్రూరు, మార్చి 6 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర పెరిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా తొర్రూరు పట్టణానికి చెందిన ముద్దసాని సురేష్ నియమితులయ్యారు. తాజాగా జిల్లా కేంద్రంలోజిల్లా కార్యవర్గ ఎన్నిక సమావేశం మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పెరక కులస్తుల సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం కృషి చేస్తానని అన్నారు. పెరక కులస్తులు అన్ని రంగాల్లో ముందు ఉండే విధంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా పదవి అప్పగించిన మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య,రాష్ట్ర అధ్యక్షులు మద్ద లింగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొంగరి మనోహర్, రాష్ట్ర,జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# 50 ఆకుల తునికాకు కట్టకు ఐదు రూపాయలు ఇవ్వాలి

**తునికాకు మోడం కొట్టే కార్మికులకు రోజుకు 600 రూపాయలు చెల్లించాలి**

**– అఖిల భారత రైతు కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి జి సక్రు**



**గార్ల, మార్చి 6 (మనం న్యూస్) :** 50ఆకుల తునికాకు కట్టకు ఐదు రూపాయలు,తునికాకు మోడం కొట్టే కార్మికులకు రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారంనాడు అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్ )గార్ల మండల కమిటీ ఆధ్వర్యంలో తుకికాకు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ రాముకు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా సక్రు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన ప్రజలకు తునికాకు ఒక ఆదాయ వనరుగా ఉంటూ వస్తున్నదని అలాంటి ఆదాయ వనరులను ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వలన క్రమక్రమంగా తరిగిపోతున్నదనీ అన్నారు. సీజనల్ ప్రారంభమైనప్పటికీ నేటి వరకు కూడా తునికాకు మోడం ఫారెస్ట్ అధికారులు విస్తృతంగా కొట్టించకపోవడం వలన ఈసారి కూడా తగిన విధంగా తునికాకు సేకరణ లభ్యం కాకపోవడం అంతంత మాత్రంగానే మిగిలిపోయే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు తక్షణమే తుని కాకుమోడెమ్ము విస్తృతంగా కొట్టించాలని కార్మికులకు రావలసిన బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని తునికాకు సేకరణ సందర్భంగా ప్రమాదవశాత్తు చనిపోయిన వ్యక్తి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని గాయపడిన వారికి 5 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో (ఏఐకేఎంఎస్) మండల అధ్యక్షులు సూత్రపు మనోహర్ , ఉపాధ్యక్షులు ఎం మాన్య, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ గణేష్ నాయకులు .రుక్మారావు, మంగీలాల్,రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ తోనే గ్రామాల అభివృద్ధి....

**– సర్పంచ్ వట్టం జానకిరాణి**



**గార్ల, మార్చి 6 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిప్రదాత అపర భగీరధుడు అయిన ముఖ్యమంత్రి కెసిఆర్ స్థాపించిన బిఆర్ఎస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతున్నదని ముల్కనూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ వట్టం జానికీరాణి పేర్కొన్నారు.శుక్రవారంనాడు మండల పరిధిలోని ముల్కనూరు పంచాయతీ దుబ్బగూడెం ముల్కనూరు గ్రామాలలో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులతో 20 లక్షల వేయంతో కూడిన సిసి రోడ్లకు సర్పంచ్ జానకి రాణి శంఖుస్థాపన నిర్వహించినారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నట్టు పేర్కొన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని రాష్ట్ర ప్రజలు అత్యంత భారీ మెజారిటీతో గెలిపించబోతున్నారని అన్నారు. తండాల పల్లెల అభివృద్ధికి నిధుల మంజూరుకి కృషి చేసిన ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, వార్డు పి.శాంతకుమారి, గ్రామ పెద్దలు సలీం, వెంకటేశ్వరరావు,పినిరెడ్డిగూడెం సర్పంచ్ జ్యోతి నర్సింహా, ఎద్దు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పెద్దవంగర, మార్చి 6 (మనం న్యూస్) :** మండలంలోని కాన్వాయిగూడెం గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు చెన్న ప్రభాకర్, సుధాకర్, కమలాకర్ ల తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పంచాయతీ రాజ్ మరియు ఆర్డబ్ల్యూఎస్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మద్దెల ఆంజనేయులు, మండల యూత్ అధ్యక్షులు కాసాని హరీష్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కారించాలి : జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, మార్చి 6 (మనం ప్రతినిధి):** ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంకతెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్తానిక సంస్థలు) అభిలాష అభినవ్ తో కలిసి పలు సమస్యలకై ప్రజలు పెట్టుకున్న దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ఈ రోజు గ్రీవిన్స్ లో వచ్చిన ( 120 ) దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్ మండలం మల్యాల గ్రామం రేగడి తండాకు చెందిన బానోత్ రాంజీ నాయక్ సర్వే నెం.402/అ/2, 402/ఆ/2, లలోని 12.20 ఎకరాల తన భూమి గతంలో వివాదంలో ఉండి ఇప్పుడు కోర్టులో తనకు అనుకూలంగా గత డిసెంబర్ లో తీర్పు వెలువడినందున తన పేరుపై పట్టా పాసుపుస్తకము ఇప్పించగలరని కోరారు. బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన కె.వీరస్వామి గ్రామానికి చెందిన రెండు చెరువులలో చేప పిల్లలు పెంచుకొని దాదాపు 50



మంది సొసైటీ కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నారని కాని అదే చెరువులో గొల్లగూడెం గ్రామానికి చెందిన కొంతమంది రైతులు అక్రమంగా బావి తవ్వి, భూమిని అక్రమించుకుని సేద్యం చేస్తున్నారని దాని వలన చెరువు వైశాల్యం తగ్గి చేపపిల్లలు పెంచుకోవడానికి ఇబ్బందిగా ఉన్నదని,ఆర్థికంగా నష్టపోతున్నామని పరిశీలించి చర్యలు తీసుకుని తగిన న్యాయం చేయాలని కోరారు.టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు మట్టూరి నాగేశ్వర్ రావు పట్టణంలో ఉన్న కిరాణా షాపులలో కల్తీ టీ పౌడర్ విక్రయిస్తున్నారని, మరియు హోటల్స్ ,బేకరీ షాపులు,టిఫిన్ హోటల్స్ లో నాణ్యత పాటించకుండా ఉండడం వలన ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని వెంటనే తనిఖీలు నిర్వహించి షాపు యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరారు.గత 24 సంవత్సరాల నుండి మహబూబాబాద్ పట్టణంలోని సర్వే.నెం.287 ఆర్.టి.సి కాలనీలో నివసిస్తున్న పి. సుభద్ర తన 200 చదరపు గజాలలో నిర్మించుకుని ఉన్న ఇల్లుకు గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ ద్వారా రోడ్లు, కరెంట్, నీటి సౌకర్యం కల్పించడం జరిగిందని, తమ ఇంటి నెంబర్ ఆధారంగా వారు విదించే అన్ని పన్నులు చెల్లించడం జరుగుతున్నదని తేది;30.12.2014 న ఇళ్ళ క్రమబద్దీకరణకు రాష్ట్ర ప్రభుత్వంచే జారీ అయిన జి.ఓ.నెం.59 ప్రకారం గజమునకు తమ ఇంటి స్థలమునకు రెవెన్యు అధికారులు డిమాండ్ నోటీస్ ఇవ్వగా డి.డి రూపంలో తహశీల్దార్ పేర డబ్బులు చెల్లించి రశీదు పొందినామని గత 8 సంవత్సరాలుగా తమ ఇంటి స్థలమును రెగ్యులర్ చేయలేదని తమ సమస్య పరిష్కరించి జి.ఓ.నెం.59 ప్రకారం రెగ్యులరైజ్ చేయించగలరని కలెక్టర్ ని కోరారు.డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామములోని సత్యతండా కు చెందిన బానోత్ చరణ్ మరిపెడ బంగ్లాలోని తెలంగాణా రాష్ట్ర బాలుర సంక్షేమ రేసిడేన్శియల్ జూనియర్ కళాశాల లో గత సంవత్సరం ఇంటర్మీడియేట్ చదువు పూర్తి చేసుకొని జెఈఈ ప్రవేశ పరీక్షలోజార్ఖండ్ రాష్టంలోని ఐఐటి ధన్బాద్ లో సెలెక్ట్ అయ్యానని తను బీద కుటుంబానికి చెందిన వాడినని తన పై చదువులకు ల్యాప్ టాప్ ఎంతో అవసరమని తన కుటుంబ ఆర్ధిక పరిస్థితులను అర్థం చేసుకొని తనకు ల్యాప్ టాప్ ఇప్పించేందుకు సహాయం చేయాలని అభ్యర్దించారు.ఈ ప్రజావాణి లో జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి
### – కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, మార్చి 6 (మనం ప్రతినిధి):** సీతారామ ఎత్తిపోతల పథకం ప్రాజెక్ట్ నిర్మాణం కొరకు సేకరిస్తున్న 22 మంది రైతుల నుండి ఆరున్నర ఎకరాలకు సంబంధించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయ ఛాంబర్ లో సీతారామయ్య ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనులకు అవసరమయ్యే భూమి సేకరణకు రెవెన్యూ అధికారులతో సీతారామ ప్రాజెక్టు అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండు సంవత్సరముల కాలం లీజు కొరకు తీసుకుని ఆరున్నర ఎకరాల భూమికి న్యాయబద్ధంగా సొమ్ము చెల్లించటానికి అధికారు లు సిద్ధంగా



ఉండాలన్నారు. ముందుగా ఆయా భూములలో వేస్తున్న పంటలపై రైతులతో చర్చించాలని వారి ఇష్ట పూర్తిగా ఇచ్చే విధంగా అగ్రిమెంట్ చేయించు కోవాలన్నారు డోర్నకల్ లో 3.1 ఎకరాలు బుద్ధారంలో 3.28 ఎకరాలకు సంబంధించి భూమిని తీసుకోవలసి ఉందన్నారు. రైతుల ఖాతాలకు సంబంధించి బ్యాంకు ఖాతా నెంబర్లు తీసుకొనవలసి ఉంటుందన్నారు.రెండు సంవత్సరంల కాలం పాటు తీసుకునే భూమిలో కేవలం మెటీరియల్ డంపు చేయడానికేనని రైతులకు అధికారులు అవగాహన పరచాలన్నారువ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖ ల నుండి లీజుకు తీసుకునే భూమిలో నిర్మాణాలు ధరపై నిర్ణయం తీసుకున్న వలసి ఉంటుందని ఆయా భూముల్లో ఉన్న చెట్లు వాటి కాలపరిమితిని లెక్కించాలని అధికారుల ఆదేశించారు. పనులను వేగవంతంగా చేపట్టాలని పూర్తయిన నివేదికలను అందజేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ సీతారామ ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాసచారి ఆర్డిఓ కొమరయ్య కలెక్టర్ కార్యాలయ సెక్షన్ అధికారి అనురాధ భాయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందించిన యువత యూత్ సభ్యులు

**పెద్దవంగర, మార్చి 6 (మనం న్యూస్) :** మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన చెరుకు శోభన్( 23) ఇటీవల జరిగిన యాక్సిడెంట్ లో మృతి చెందగా బాధితుని కుటుంబానికి యువత యూత్ సభ్యులు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు, అందించిన వారిలో ఎరుకలి రాజు, అన్నెబోయిన ప్రశాంత్, గుర్రం రాంబాబు, అన్నెబోయిన శోభన్, పాల సాగర్, ఉపేందర్ బండి సమ్మయ్య, సాయిని ఉమేష్ దితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంక్ ముందు మహిళల నిరసన
### – మహిళా సంఘంలోనూ కొందరికి ఇచ్చి కొందరికి ఆపిన వైనం
### – సంఘంలో పదిమంది ఉంటే ఐదుగురికి మంజూరు చేసిన మేనేజర్
### – ప్రభుత్వం ఇచ్చే క్రాప్ లోన్ అడ్డుపెట్టి మహిళా సంఘం లోను ఆపుతున్న మేనేజర్

**తొర్రూరు, మార్చి 6 (మనం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ లో మహిళా సంఘాలు ఆందోళన చేస్తున్నాయి. అరిపిరాల గ్రామానికి చెందిన శ్రీకృష్ణ సంఘం గత పది సంవత్సరాల నుండి కొంతమంది మహిళలు శ్రీకృష్ణ గ్రూపుగా ఏర్పడి వారు తీసుకున్న ప్రజలను పూర్తి చేసుకుంటూ వస్తున్నారు. గతంలో తీసుకున్న లోనుకు రెగ్యులర్గా ప్రతినెల మహిళా సంఘం లోన్ కట్టి మళ్లీ కొత్తలోని కోసం ఆ సంఘంలోని పదిమంది గత కొన్ని రోజులుగా బ్యాంకు చుట్టూ తిరుగుతున్నారు. తిరుగుతున్న శ్రీకృష్ణ గ్రూప్ సభ్యులను గ్రామీణ వికాస బ్యాంక్ మేనేజర్ అయినటువంటి అల్లాడ సుజిత అసభ్యంగా మాట్లాడుతున్నారని లోను గురించి వెళ్లిన ప్రతిసారి వాళ్ళ ఇష్టం వచ్చిన పాదాలను వాడుతున్నారని మహిళా సంఘం వారు తెలిపారు. అలా తిరగక పదిమందికి 10 లక్షల లోను మంజూరు చేయగా ఆ పది మందిలో ఐదుగురికి మాత్రమే మేనేజర్ లోను ఇచ్చినది మిగతావారు మేడం మాకు ఎందుకు మాకు లోన్ ఇవ్వడం లేదని అడగగా అందులో ఇద్దరు మహిళల భర్తలు క్రాఫ్ లోన్ తీసుకున్నారు అని చెప్పి వారి లోను ఆపడం జరిగినది. అని బ్యాంక్ మేనేజర్ చెప్పారు. వల్లపు మాధురిభర్త పేరు లింగన్న, ఎర్రబోయిన మాధురి భర్త పేరు నాగయ్య వీరు క్రాప్ లోన్ బాకీ



ఉండడంతో బ్యాంకు మేనేజర్ మంజూరు చేసినటువంటి 10 లక్షల లోన్లు నాలుగు లక్షల రూపాయలు ఆపి శ్రీకృష్ణ సంఘ సభ్యులను ఇబ్బందికి గురిచేస్తుంది అనిసంఘ సభ్యులు తెలిపారు. సంఘంలో ఉన్న వారందరికీ సమన్వయంగా లోన్ ఇవ్వాలని క్రాప్ లోనుకు మహిళా సంఘాలకు సంబంధం ఏముందని మమ్ముల ఇబ్బందులకు గురిచేస్తున్న మేనేజర్ పై అధికారులు చర్య తీసుకోండి మాకు లోన్ ఇవ్వాలని మహిళలు గ్రామీణ వికాస్ బ్యాంక్ ముందు ధర్నా నిర్వహించారు.




## ఆర్ఎంపి వైద్యుల పాత్ర కీలకం

**తొర్రూరు, మార్చి 6 (మనం న్యూస్) :** గ్రామాల్లో ఆర్ఎంపి,పిఎంపి వైద్యుల పాత్ర కీలకమని ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి సర్వర్ పాషా,జిల్లా అధ్యక్షుడు రవీంద్రాచారి లు అన్నారు. మండల కేంద్రంలోని ఎల్ వై ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆర్ఎంపి,పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవ మహాసభ తొర్రూరు మండల అధ్యక్షుడు గొడిశాల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించి వారి ప్రాణాలను కాపాడడంలో ఆర్ఎంపీ ముందుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు తగు ప్రోత్సాహం కల్పించి ప్రభుత్వం తరపున ధ్రువ పత్రం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రహ్లదర్, జిల్లా ఉపాధ్యక్షుడు యాకయ్య,జిల్లా సహాయ కార్యదర్శి దొంతు సత్యం డివిజన్ అధ్యక్షుడు షేక్ అంకుస్, డివిజన్ ఉపాధ్యక్షుడు తెల్లారి సోమన్న,డివిజన్ ప్రచార కార్యదర్శి లింగమూర్తి, గౌరవ సలహాదారులు విద్యాసాగర్,సారయ్య, మురళి, పెద్ద వంగర మండల అధ్యక్షుడు సదానందం,మండల ప్రధాన కార్యదర్శి కళాధర్, జగదీశ్వర చారి పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు చావా అప్పారావు


## – దేశంలో రాష్ట్రంలో పొంచి ఉన్న బిజెపి మతోన్మాద ప్రమాదం
## – సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



**నేలకొండపల్లి, మార్చి 6 (మనం న్యూస్) :** ఖమ్మం డివిజన్లో సిపిఐ(ఎం)ను అగ్రభాగాన నిలపడంలో, సమస్యలపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో కీలక భూమిక పోషించిన ఉద్యమ కెరటం చావా అప్పారావు ఆదర్శప్రాయుడని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కొనియాడారు. సోమవారం మండలంలోని మోటాపురం గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన చావా అప్పారావు సంస్మరణ సభ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి ఇంటూరి అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తమ్మినేని తొలుత అప్పారావు చిత్రపటానికి పూలవూలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో తమ్మినేని మాట్లాడుతూ చావా అప్పారావు చిన్ననాటి నుండి సిపిఐ(ఎం) పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావం, నిబద్ధతతో పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని అన్నారు. తన జీవన ప్రయాణంలో ఎన్ని ఆటుపోట్లు, అడ్డంకులు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొంటూ అన్నింటిని అధిగమిస్తూ తన చివరి శ్వాస వరకు ఎర్రజెండా కోసం తపించిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఆయన మరణం పార్టీ అభివృద్ధికి తీరని లోటు అన్నారు. జన చైతన్య బస్సు యాత్రలను ఈ నెల 17న ప్రారంభించునున్నట్లు ఆయన తెలిపారు. బిజెపి మతోన్మాద విధానాలను ఎండగట్టడమే చావా అప్పారావుకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. అనంతరం ఇటీవల గ్రామంలో అనారోగ్యంతో మరణించిన శ్యామలేటి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, సిపిఐఎంఎల్ ప్రజాపంద రాష్ట్ర నాయకులు పోటు రంగారావు, సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాదు, బిజెపి జిల్లా కార్యదర్శి నున్న రవికుమార్, టిడిపి జిల్లా నాయకులు శివయ్య, సిపిఐ(ఎం) సూర్యాపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఐఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, బుగ్గవీటి సరళ, మాచర్ల భారతి, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు భూక్య వీరభద్రం, జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, బండి పద్మ, మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి, టిఆర్ఎస్ మండల నాయకులు గుడిమళ్ల మధు, సిపిఐ(ఎం) నాయకులు ఏలూరి రంగారావు, రచ్చ నరసింహారావు, రాసాల కనకయ్య, బెల్లం లక్ష్మి, గుగులోతు వీరు నాయక్, కట్టెకోల వెంకన్న, పెద్దిరాజు నరసయ్య, భాగం నరసింహారావు, ఏలూరి రామారావు, అప్పారావు కుమారులు చావా లెనిన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై విచారణ చేపట్టి సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

## – పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్



**ఖమ్మం టౌన్, మార్చి 6 (మనం న్యూస్) :** ఫిర్యాదులపై విచారణ చేపట్టి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని పోలీస్ కమిషనర్ విష్ణు యఎస్. వారియర్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ రోజు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన గ్రివేన్స్ సందర్భంగా వివిధ సమస్యల పై వచ్చిన ఫిర్యాదులపై సిపి స్వీకరించి పరిశీలించి బాధితులతో మాట్లాడారు. బాధితుల ఫిర్యాదులపై తక్షణ చర్యల నిమిత్తం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ రోజు వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదాలు, కుటుంబ తగాదాలకు,ఇతర ఫిర్యాదులు వరకు వచ్చాయి. ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సూచించారు.

# హరహర క్షేత్రం వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి టౌన్, మార్చి 6 (మనం న్యూస్):** వేంసూరు , లింగపాలెం గ్రామంలోని హారహర క్షేత్రం మూడవ వార్షికోత్సవ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి వారిని, పరమేశ్వరుని దర్శించుకుని నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో స్వామివారిని ఆరాధించి స్వామివార్ల తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి ఆలయ నిర్వాహకులు గ్రామస్తులు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

# కబడ్డీ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే సండ్ర





**సత్తుపల్లి టౌన్, మార్చి 6 (మనం న్యూస్):** వేంసూరు, కందుకూరు గ్రామంలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణ మహోత్సవ గత రాత్రి ఆలయ అర్చకుల సమక్షంలో శాస్త్రోక్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య స్వామివారిని దర్శించుకున్నారు. కళ్యాణ మహోత్సవ వేడుకల్లో భాగంగా గ్రామస్తులు నిర్వహిస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి పురుషుల కబడ్డీ పోటీలను జెండా ఆవిష్కరించి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ప్రారంభించి మొదటి జట్టు పోటీదారులకు శుభాకాంక్షలు తెలిపారు. కబడ్డీ పోటీలలో భాగంగా 6, 7, 8 తేదీల్లో 10 జట్టుల పోటీదారులు పాల్గొంటున్నట్లు ఎనిమిదో తేదీ నాడు బహుమతుల ప్రథోత్సవానికి మంత్రులు, ఎంపీలు, జిల్లా ప్రజా ప్రతినిధులు విచ్చేస్తున్నట్లు ఎమ్మెల్యే సండ్ర తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, అన్నదాన విరాళాల హుండీలో విరాళాన్ని సమర్పించారు. ప్రాచీన చరిత్ర కలిగిన కందుకూరు వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో శోభోపేతంగా నిర్వహించటం, కనుమరుగవుతున్న క్రీడా స్ఫూర్తిని పెంపొందించే విధంగా ఎద్దుల బల ప్రదర్శన, పురుషుల కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నారని నిర్వహకులని అభినందించారు. కళ్యాణ మహోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలను వీక్షించేందుకు వేలాదిమందిగా భక్తులు విచ్చేస్తున్నా తరుణంలో పోలీస్ భద్రతా, భక్తులకు సౌకర్యాలు తదితర ఏర్పాట్లను గురించి ఆలయ నిర్వహణలను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.

# టిబి పేషెంట్లకు అండగా బండి పార్థసారథి రెడ్డి



**సత్తుపల్లి టౌన్, మార్చి 5(మనం న్యూస్) :** న్యూట్రిషన్ కిట్టు ను రాజ్యసభ సభ్యులు సహకారంతో బండి పార్థసారథి రెడ్డి, టిబి పేషంట్లలో మనోధైర్యం నింపడానికి వారికి ఫుడ్ బాస్కెట్ అందజేశారు,ఈ ఫుడ్ బాస్కెట్ లో మంచి నూనె, కందిపప్పు, బెల్లం, రైస్ ,ఇడ్లీ రవ్వ, పల్లీలు ,గోధుమపిండి, మిల్క్ పౌడర్ తో పాటు , మొదలైనవి గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అవినాష్ చేతుల మీదుగా వారికి మందులతో పాటు న్యూట్రిషన్ కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అవినాష్ మాట్లాడుతూ, టీబీ వ్యాధిగ్రస్తులకు రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, అందిస్తున్న న్యూట్రిషన్ ఫుడ్ బాస్కెట్ పేషెంట్లకు ఎంతగానో ఉపయోగపడుతుందని ,దీని పేషెంట్లు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, అలాగే టిబి పేషెంట్లు కాంటాక్ట్ పర్సన్స్ ని కూడా స్క్రీనింగ్ చేసి వారికి ఎలాంటి లక్షణాలు లేకపోతే వారిలో టిబి ఇన్ఫెక్షన్ గుర్తించడానికి మన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రక్త నమోనాలను తీసుకోవడం జరుగుతుందని వాటిని టీ హబ్ వెహికల్ ద్వారా ఖమ్మం పంపిస్తున్నామని ఎవరికైనా ఇన్ఫెక్షన్ ఉన్నట్లయితే వారికి ఆరు నెలల పాటు టిబి ప్రివెంట్యు తెరిపి కింద మందులు అందిస్తున్నామని ఈ మందులు పరీక్షలు పూర్తి ఉచితంగా అందిస్తున్నామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో టిబి నోడల్ పర్సన్ పి నరసింహారావు, డి సురేష్,. శ్రీనివాసరావు, భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు రెవెన్యూ డివిజన్ చేసి కొత్త మండలాలు ఏర్పాటు చేయాలి

## – నిర్లక్ష్యం చేస్తే రాబోయే ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడిస్తారు
## – అఖిలపక్షం అధ్వర్యంలో సంతకాల సేకరణ



**ఇల్లందు, మార్చి 6 (మనం న్యూస్) :** ఇల్లందు సిపిఎం పార్టీ కార్యాలయంలో సోమవారం సాధన కమిటీ కన్వీనర్ ఎస్ ఏ నబి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య పాల్గొని మాట్లాడుతూఅత్యంత అధిక గిరిజన జనాభా గల ఇల్లందును రెవెన్యూ డివిజన్ గా మార్చి కొత్త మండలాలు ఏర్పాటు చేయాలని సాధన కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ నందు సంతకాల సేకరణ చేశారని వారు వివరించారు. ఇల్లందును తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ విస్మరించారని నిందించారు. సిద్దిపేట, సిరిసిల్ల, జిల్లాలపై గల ప్రేమను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పై గాని ఇల్లందు నియోజకవర్గపై గాని ముఖ్యమంత్రి కి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2016 లో నూతన జిల్లాల ఏర్పాటు చేసిన సందర్భంగా అనేక చిన్న మండలాలు గ్రామాలు జిల్లా నూతన మండలాలుగా ఏర్పాటు చేయడం జరిగిందని లక్ష 96 వేల జనాభా గల ఇల్లందును రెవెన్యూ డివిజన్ గా మార్చకపోగా నియోజకవర్గాన్ని మూడు ముక్కలుగా చేసి రెక్కలు తెగిన పక్షుల ఇల్లందును చేశారని విమర్శించారు. ఇల్లందు రెవెన్యూ డివిజన్లో ఉన్న గార్ల, బయ్యారం. రెండు మండలాలను మహబాద్ లో, మరో రెండు మండలాలైన కారేపల్లి. కామేపెల్లి , ఖమ్మం లో గుండాల. ఆళ్లపల్లి. మండలాలను పినపాక. లో కలిపి . టేకులపల్లి మండలం మాత్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో కలిపేశారని పేర్కొన్నారు. అక్షయపాత్రలాంటి ఇల్లందును బొందల గడ్డ గా మార్చేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఎమ్మెల్యే ఐదు సార్లు గెలుపొందడంతోఆ పార్టీ అతనానికి పునాదులు వేయాలని నియోజకవర్గాన్ని చీల్చి చెండాడాని వాపోయారు. కనీసం గుడ్డిలో మెల్లగా నైనా ఇల్లందును రెవెన్యూ డివిజన్ గా మార్చి కొమరారం, సుదిమళ్ళ, బోడు. లను కొత్త మండలాలుగా ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో ఇల్లందు ప్రజానీకం చిత్తుచిత్తుగా ఓడిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పులి సైదులు సిపిఐ దేవరకొండ శంకర్, టీ జే యస్ భద్రు నాయక్, ప్రజాపంద నాయిని రాజు టిడిపి చాందావత్ రమేష్ వైయస్సార్ తెలంగాణ పార్టీ నాగారపు రాములు సిపిఎం పార్టీ ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ ప్రజా లేబర్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బట్టు శ్రీనివాస్ , మున్సిపల్ 23వ వార్డు కౌన్సిలర్ రవీందర్, కోమరారం ఎంపీటీసీ బిచ్యా నాయక్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బంధం నాగయ్య, ఉడుత ఐలయ్య, మన్యం మోహన్ రావు, వలి, బంటు యాదగిరి , ఎట్టి హరికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియా జిఎం షాలేం రాజును అభినందించిన టీబీజీకేఎస్ నాయకులు

**– ఉపరితల గనుల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు వేసవి రక్షణ చర్యలు చేపట్టాలని జిఎంకు వినతి**

**– ఇల్లందు టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు ఎస్ రంగనాథ్**

**ఇల్లందు, మార్చి 6 (మనం న్యూస్) :** ఇల్లందు టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు ఎస్ రంగనాథ్ సోమవారం జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిఎం యం.షాలేం రాజు ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందు సింగరేణి ఏరియా జిఎం గా బాధ్యతలు తీసుకున్న జిఎం షాలేం రాజు ముందు ఈ ఆర్థిక సంవత్సరం అనేక సవాళ్లు ఎదురైనాయి. ఎడతెరిపి లేని వర్షాలు, ఓసి లలో ఏర్పడిన ఇబ్బందుల కారణంగా ఉత్పత్తి రవాణాలో ఏర్పడిన ఇబ్బంది కరమైన పరిస్థితులను చాకచక్యంగా అధిగమించి అధికారులను కార్మికులను కార్యోన్ముఖలను చేసి వారికి దిశా నిర్దేశం చేసి ఈ ఆర్థిక సంవత్సర వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని 27 రోజుల ముందుగానే 106 % సాధించి ఇల్లందు ను లక్షసాధనలో పరుగులు పెట్టిస్తున్న జిఎం షాలెం రాజు ని టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు ఎస్. రంగనాథ్ టీబీజీకేఎస్ నాయకులు పూల గుచ్చం అందించి అభినందించారు. ఇదే వరవడిని కొనసాగించి ఈ సంవత్సరం కూడా వార్షిక ఏరియా ఉత్పత్తి ఉత్పాదక రవాణా లక్ష్యాలను సాదించి సింగరేణి లో అగ్రభాగంలో ఉంచాలని కోరారు. అలాగే జె కే ఓ సి ఎక్స్టెన్షన్ ప్రాజెక్ట్ ను త్వరగా ప్రారంభించేందుకు చేస్తున్న కృషిని అభినందిస్తూ త్వరగా కొత్త ఓ సి నీ కూడా ప్రారంభించాలని ఈ సందర్భంగా వారిని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు కె.కోటిరెడ్డి జె.వెంకటేశ్వర్లు, సంజీవరావు, బొల్లెద్దుల ప్రభాకర్, భోల, అనిల్, యాదగిరి.. జాఫర్, అశోక్, శ్రీనివాసరెడ్డి, బిసరాజు, శ్రీకాంత్,రవి,మంగపతిరావ్, రమేష్ బాబు,అవుల శ్రీనివాస్, వీరన్న.వేణు, కలువల వెంకటేశ్వర్లు, సారంగపాణి,లు పాల్గొన్నారు.

సింగరేణి ఉపరితల గనులలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు వేసవి రక్షణ చర్యలు చేపట్టాలి. టి బి జి కే ఎస్ ఉపాధ్యక్షులు యస్. రంగనాథ్ డిమాండ్. ఇల్లందు సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు ఎస్ రంగనాథ్ నేతృత్వంలో నాయకులు ఇల్లందు జిఎం ని కలిసి ఒక వినతిపత్రాన్ని అందించారు. ముఖ్యంగా వేసవి తాపం పెరుగుతున్న కారణంగా కార్మికులకు మజ్జిగ ఓ ఆర్ ఎస్ పాకెట్స్ అందించాలని, పని ప్రదేశాలలో చల్లని రెస్ట్ షెల్టర్ లు ఏర్పాటు చేయాలని, వే బ్రిడ్జిలలో ఏసీ లు, సెక్యూరిటీ గారడ్స్ ను వేసవి తాపం తగలకుండా ఏర్పాట్లు, క్యాంటీన్ రెస్ట్ ఏరియాలలో కూలర్స్, చల్లని మంచినీరు మొదలగు చర్య లు చేపట్టి కార్మికుల ఆరోగ్యలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలోనాయకులుకార్యక్రమంలో నాయకులు కె.కోటిరెడ్డి జె.వెంకటేశ్వర్లు, సంజీవరావు, బొల్లెద్దుల ప్రభాకర్, భోల, అనిల్, యాదగిరి.. జాఫర్, అశోక్, శ్రీనివాసరెడ్డి, బిసరాజు, శ్రీకాంత్,రవి,మంగపతిరావ్, రమేష్ బాబు,అవుల శ్రీనివాస్, వీరన్న.వేణు, కలువల వెంకటేశ్వర్లు, సారంగపాణి,లు పాల్గొన్నారు.



# పిల్లలమర్రి వెంకటేశ్వర్లు' సంస్మరణ సభకు 'తమ్మినేని' రాక

**బోనకల్, మార్చి 6 (మనం న్యూస్) :** మండల పరిధిలోనే ముష్టికుంట గ్రామానికి చెందిన మాజీ యుటిఎఫ్ నాయకుడు సిపిఎం సీనియర్ నాయకులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు సంస్మరణ సభ ఈనెల 8వ తేదీన ముష్టికుంట గ్రామంలో జరగనున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు సిపిఎం ముష్టికుంట్ల గ్రామ కమిటీ కన్వీనర్ దొప్ప కొరివి వీరభద్రం తెలిపారు. ఈ సమస్మరణ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు తదితరులు హాజరవుతారని వారు తెలిపారు. ఫిబ్రవరి 26న అనారోగ్యంతో పిల్లలమర్రి వెంకటేశ్వర్లు మృతి చెందిన సంగతి విధితమే. ఈ సమస్మరణ సభకు సిపిఎం శ్రేణులు, కార్యకర్తలు, సానుభూతిపరులు హాజరై జయప్రదం చేయాలని వారు



# నాయుడు చెన్నరావును పరామర్శించిన తాటి

**దమ్మపేట, మార్చి 6 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షులు నాయుడు చేన్నరావు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు వారి నివాసానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించారు. . త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు అలాగే నాయుడు చెన్నారావుని ఎట్టి పరిస్థితుల్లో కూడా ధైర్యం కోల్పోవద్దని ఆయన మనోధైర్యాన్ని నింపడం జరిగింది అలాగే ఇంత చిన్న వయసులో ఇలాంటి మంచి వ్యక్తికి ఇంత చిన్న వయసులో ఇలా అనారోగ్యం పాలు కావడం చాలా దురదృష్టకరమని ఆయన అన్నారు ఆయన త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.



# ' పొంగులేటి ' అనుచరుల వ్యాఖ్యలపై పాలేరు టిఆర్ఎస్ ఆగ్రహం



**ఖమ్మం రూరల్, మార్చి 6 (మనం న్యూస్) :** ఖమ్మం జిల్లా రూరల్ మండలం పెద్దతండ పంచాయతీలోని సాయి గణేష్ నగర్ లోని గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గంలోని 4 మండలాల టిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు విలేకరుల సమావేశం సోమవారం నిర్వహించారు మండలంలోని నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటితో పాటు సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే కందళా ఎమ్మెల్సీ తాత మధుపై చేసిన వ్యాఖ్యలను తీవ్రస్థాయిలో ఖండించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు మాట్లాడుతూ. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పదవులు రాలేదని టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. పాలేరు నియోజకవర్గం అభివృద్ధి జరిగిందంటే అది సీఎం కేసీఆర్ తోనే అన్న విషయాన్ని గుర్తు తెలియాల్సిన అవసరం ఉ0దన్నాడు పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పాలన అభివృద్ధి పథంలో కొనసాగుతున్నదన్నారు.. ఈసారి ఎన్నికలలో కూడా టిఆర్ఎస్ విజయాన్ని సాధిస్తుందన్నారు. ఎవరు ఏంటి అనేది మాటల్లో కాకుండా ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం అన్నారు. డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాట్లాడుతూ పొంగిలేటి డబ్బు అహంకారం అన్నారు. పార్టీలో ఉంటూ ఎమ్మెల్యేలను ఓటమికి తన డబ్బులు చెల్లించి ఓడించాలని విమర్శించారు ఇది తెలిసిన సీఎం కేసీఆర్ పక్కన పెట్టారన్నారు. స్వర్ణకుమారి ఉద్యోగం చేస్తూ? ఎంపీగా ఎలా పోటీ చేస్తుంది సీటు ఎలా వచ్చిందో చెప్పాలని సూటిగా సవాల్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోకుంటే బాగుండదని కేతువ పలికారీ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి ఎంపీపీలు బెల్ల ఉమా వజ్రా రమ్య భానోత్ శ్రీనివాస్ బోడ మంజుల జడ్పిటిసి యండపల్లి వరప్రసాద్ నేలకొండపల్లి టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వేముల వీరయ్య భాషబోయిన వీరయ్య మండల కమిటీ అక్కినపల్లి వెంకన్న సర్పంచులు తాటికొండ సుదర్శన్ బాలునాయక్ కందాల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**– పాల్గొన్న ఎంపీడీవో ఎంపీపీ పలుశాఖల మహిళా అధికారులు**

**బోనకల్, మార్చి 6 (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐ సి డి ఎ స్, ఐ కే పీ శాఖలతో పాటు మహిళా ఉద్యోగ ు లంద రితో సమావేశం నిర్వహి ంచడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో బోడిపూడి వేణుమాధవ్ మాట్లాడుతూ సృష్టికి జీవం పోసింది రెండు అక్షరాలు అ రెండు అక్షరాలు అమ్మ అని అమ్మ కూడా ఒక స్త్రీ యేనని స్త్రీని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఎంపీడీవో వేణుమాధవ్ అన్నారు. విధిరాతను ఎదిరించి, ఆ త్మ గౌ ర వా ని కి ప్రత్యేకగా నిలుస్తూ, ఎందరో నారీమణులు చరిత్రలో తమకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సాధించుకున్నారని అన్నారు. మహిళా స్థితిగతులు బాగుపడందే ఏ సమాజం అభివృద్ధి చెందదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, ఐకెపి ఎపిఎం యద్దనపూడి పద్మలత,ఏపీఎం బసవోజు కృష్ణకుమారి,మధిర సివిల్ కోర్టు నుండి న్యాయ సలహాదారు హాజరై న్యాయ సేవలపై అవగాహన కల్పించారు.

